/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
బుధవారం
05-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 180
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, బుధవారం, తిథి : విదియ ఉ.10.02 వరకు, నక్షత్రం: శ్రవణ, ఉ :05.39 వరకు, వర్జ్యం: ఉ.06.31-07.57 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.54-12.46 వరకు, రాహుకాలం: మ.12.20-01.58 వరకు

## రెండు రోజులు.. 4 రాష్ట్రాలు.. ప్రధాని మోదీ పర్యటన..!



న్యూఢిల్లీ, జూలై 4 : తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జులై 7, 8 తేదీల్లో ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల్లో ప్రధాని పర్యటించి రూ.50వేల కోట్ల విలువైన దాదాపు 50 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉత్తరప్రదేశ్ మినహా మిగతా మూడు రాష్ట్రాల్లోనూ త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మోదీ పర్యటన ..మిగతా 2లో



## ద్వంద్వ వైఖరి వద్దు

ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించొద్దు..

ఉగ్రవాదంపై మోదీ గట్టి వార్నింగ్

పాక్ ప్రధానికి వినబడేలా ప్రధాని మోదీ స్ట్రాంగ్ మెసేజ్

వివరాలు.. 2లో

# చిత్తూరు డెయిరీకి ప్రాణ ప్రతిష్ట





జగన్ శంకుస్థాపనతో తిరిగి కార్యకలాపాలు

అమూల్ తోడ్పాటుతో డెయిరీకి మళ్లీ జీవం

325 కోట్ల పెట్టుబడికి అమూల్ అంగీకారం

182 కోట్ల బకాయిలను తీర్చి డెయిరీ రీ ఓపెన్ చేస్తున్నాం

పదినెల్లలో తిరిగి ప్రారంభం కానున్న డెయిరీ

హెరిటేజ్ కోసం బాబు చిత్తూరును ముంచాడు

54 ప్రభుత్వ రంగ, సహకార రంగ సంస్థలను చంద్రబాబు అమ్మేశారు

పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం హామీ నెరవేర్చా

మంచి జరిగితేనే నాకు తోడుగా ఉండండి : సీఎం వైయస్ జగన్

## అద్భుత ఘట్టం ఆవిష్కృతం

5

దశాబ్దాల పాటు కొన్ని లక్షల మందికి జీవనోపాధి కల్పించేందుకు మార్గం సుగమం చేసిన ముఖ్యమంత్రి

దశాబ్దాల కల నేడు నెరవేరుతున్నది: కలెక్టర్

పాడి రైతులకు మేలు చేసే విధంగా అధిక ధరలకు పాల సేకరణ : అమూల్ ఎండి

**చిత్తూరు, జూలై 4 (మనం న్యూస్):**

చిత్తూరు జిల్లా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం చిత్తూరు డెయిరీని తెరిపిస్తున్నామని సీ ఎం జగన్ అన్నారు. చిత్తూరు జిల్లా వేలూరులో ఏర్పాటు చేయబోయే ప్లాంట్కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ చంద్రబాబుపై విమర్శలు చేశారు. చంద్రబాబు కావాలనే చిత్తూరు డెయి రీని నష్టాల్లోకి నెట్టి మూసివేయించారని జగన్ ఆరోపించారు. తన సొంత డెయిరీ బాగు కోసం చంద్రబాబు ఇలా చేశారని ధ్వజమెత్తారు. తా ను పాదయాత్రలో ..మిగతా 2లో

## నేతాజీ తరహాలోనే అల్లూరి పోరాటం



అల్లూరి పోరాటం, దేశభక్తి అసమానమైనది: ద్రౌపది ముర్ము

గడ్డపరకలను గడ్డపారలుగా మార్చిన ధీరుడు అల్లూరి: కేసీఆర్

రాష్ట్రపతి సమక్షంలో అల్లూరి జయంతి ముగింపు ఉత్సవాలు సంతోషం

**హైదరాబాద్, జూలై 4 (మనం న్యూస్):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం, దేశ భక్తి అసమానమైన దని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్లూరి సీతారామరా జు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరా బాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... 'నేతాజీ పోరాటం వలే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో ఆంగ్లేయులపై పోరాటం చేశారు'' అని రాష్ట్రపతి వివరించారు. పశ్చిమ గోదావరి ..మిగతా 2లో



## జార్ఖండ్ హైకోర్టులో రాహుల్‌కి ఊరట

ఆగస్టు 16న తదుపరి విచారణ

అన్ని పక్షాల వాదనలు విన్న కోర్టు..

సమాధానం ఇవ్వాలని పిటిషనర్ ఆదేశం

రాహుల్‌పై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ

వివరాలు.. 2లో



వివరాలు..2లో

## కేంద్రాన్ని నిలదీయడంలో టీడీపీ, వైసీపీలు విఫలం

## సీనియర్ ప్యాకేజీ స్టార్..!

పవన్ కల్యాణ్ సాంగత్యంతో మీకు అశ్లీలత పెరుగుతోంది

చంద్రబాబు ఇచ్చే ప్యాకేజ్ తీసుకుని సంతకం పెట్టి లేఖలు విడుదల చేస్తున్నారు

హరిరామ జోగయ్యపై మంత్రి అమర్‌నాథ్ ఫైర్..



**అమరావతి, జూలై 4 (మనం న్యూస్):** వైసీపీ, మా జీ మంత్రి హరిరామ జోగయ్యపై లేఖల యుద్ధం నడుస్తూ నే ఉంది.. ఇక, హరిరామ జోగయ్యపై మంత్రి అమర్నాథ్ ఫైర్ అయ్యాడు.. జోగయ్య సీనియర్ ప్యాకేజ్ స్టార్, నమ్మక ద్రోహి అంటూ విరుచుకుపడ్డారు. మాట్లాడలేని, కనీసం పెన్ను పట్టుకోలేని వయసులో ఆయన రాతలు జుగుప్స కలిగిస్తున్నాయన్న ఆయన.. జోగయ్య భూమికి భారం.. చంద్రబాబు ఇచ్చే ప్యాకేజ్ తీసుకుని సంతకం పెట్టి లేఖలు విడుదల చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. పీఆ ర్పీ నుంచి బయటకు వచ్చి ..మిగతా 2లో



నాకు ద్రోహం చేసినవారు..

## నా ఫొటో పెట్టుకోవద్దు

ఎవరు ఉపయోగించుకోవాలో నిర్ణయించే హక్కు నాకే ఉంది

అజిత్ పవార్‌ను ఉద్దేశించి శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు

వివరాలు.. 2లో

### మంచిమాట

అన్నీ కోల్పోయినా.. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు. అదొక్కటి ఉంటే చాలు.. మనం కోల్పోయిన వాటన్నింటిని తిరిగి దక్కించుకోవచ్చు.

శుభోదయం



## నేడు ఢిల్లీకి సీఎం

5,6 తేదీల్లో రెండు రోజుల పాటు సీఎం జగన్ హస్తినలోనే..

**అమరావతి, జూలై 4 (మనం న్యూస్):** సీఎం జగన్ నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీ పర్యటన నేపథ్యంలో రేపు ప్రధాని మోడీతో భేటీ కానున్నారు సీఎం జగన్. అంతేకాకుండా.. అమిత్షా సహా కేంద్రమంత్రులను కలిసే అవకాశం. ఈ నెల 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు సీఎం జగన్ హస్తినలోనే ఉంటారు. 5వ తేదీ ఉదయం ప్రధాని నరేంద్ర మోడీతో.. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అవుతారు. ఒకవేళ అపాయింట్మెంట్ దొరికితే అందుబాటులో ఉన్న పలువురు కేంద్ర మంత్రులతోనూ సమావేశం కానున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఏపీకి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు, పెండింగ్లో ఉన్న అంశాలు, సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారు. ఈ నెల 6న ఢిల్లీ పర్యటన ముగించుకుని తాడేపల్లికి వస్తారు. ప్రధానితో భేటీలో మరికొన్ని కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులకు ..మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు



ఏపి బిజెపి అధ్యక్షురాలుగా పురంధేశ్వరి

తెలంగాణ బిజెపి చీఫ్‌గా కిషన్ రెడ్డి

తెలంగాణ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఈటల

జాతీయ కార్యవర్గ సభ్యునిగా కిరణ్ కుమార్ రెడ్డి

పంజాబ్, జార్ఖండ్ రాష్ట్రాలకూ కొత్త అధ్యక్షుల నియామకం



**న్యూఢిల్లీ/అమరావతి/హైదరాబాద్, జూలై 4 (మనం న్యూస్):** తెలుగురాష్ట్రాల్లో సంస్థాగత మార్పులపై దృష్టిపెట్టిన బీజేపీ రెండు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. ఇదే సందర్భంలో పలు రాష్ట్రాలకు బీజేపీ కొత్త సారథులను పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించింది. ఏపీ బీజేపీ చీఫ్‌గా పురంధేశ్వరి, తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డిల పేర్లను పార్టీ ప్రకటించింది. పంజాబ్, జార్ఖండ్ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులను మార్చింది. పంజాబ్ బీజేపీ చీఫ్‌గా సునీల్ జాఖడ్, జార్ఖండ్‌కు బాబూలాల్ మరండీలను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇక పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని జేపీ నడ్డా నియమించారు. మరోవైపు.. తెలంగాణ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్‌ను పార్టీ నియమించింది.తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించింది. అలాగే ఏపీ బీజేపీ చీఫ్‌గా సోము వీర్రాజు స్థానంలో ఎన్టీఆర్ తనయ దగ్గుబాటిపురంధేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. ఇక తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటెల రాజేందర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. కాగా ఇప్పటివరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ..మిగతా 2లో



## సోము వీర్రాజుకు బీజేపీ షాక్

పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగింపు

నేరుగా సోముకు ఫోన్ చేసిన నడ్డా

**అమరావతి, జూలై 4 (మనం న్యూస్):** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజును తొలగించారు. ఏమాత్రం చడీచప్పుడు లేకుండా ఇది జరిగిపోయింది. ఇటీవలి కాలంలోఅందరి దృష్టి అంతా తెలంగాణ అధ్యక్షుడి తొలగింపుపై ఉండగా అనూహ్యంగా సోము వీర్రాజను తొలగించేశారు. అధిష్టానం నుంచి బండి సంజయ్ నుంచి కాల్ రావడం.. ఆయన హుటాహుటిన సోమవారం హస్తినకు బయలుదేరి వెళ్లడం ..మిగతా 2లో



## ద్వంద్వ వైఖరి వద్దు..

న్యూఢిల్లీ, జూలై 4 : ఉగ్రవాదం అనేది ఒక ప్రాంతానికే కాదు.. యావత్ ప్రపంచ శాంతికి ప్రమాదకారి. అలాంటి ఉగ్రవాద కట్టడిలో ద్వంద్వ వైఖరి అసలు పనికిరాదు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశాలను విమర్శించేందుకు ఎస్సీవో కమిటీ ఎన్నడూ వెనుకాడకూడదని స్పష్టం చేశారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ముందే దాయాదిపై ఆయన పరోక్షంగా ధ్వజమెత్తారు. భౌగోళిక వివాదాలు, ఉద్రిక్తతలు, మహమ్మారులతో పోరాడుతున్న అనేక దేశాలకు ఇప్పుడు ఆహారం, ఇంధనం, ఎరువుల కొరత ప్రధాన సమస్యలుగా మారాయని మోదీ అన్నారు. వీటిని ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ అధ్యక్షతన షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశం మంగళవారం జరిగింది. వర్చువల్గా జరిగిన ఈ భేటీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్లతో పాటు ఇతర సభ్యదేశాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. పాక్‌పై పరోక్షంగా విరుచుకుపడ్డారు. 'కొన్ని దేశాలు సీమాంతర ఉగ్రవాదాన్ని తమ విదేశాంగ విధానంలో భాగంగా మార్చుకుంటున్నాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, ఉగ్ర కార్యకలాపాలకు నిధులను సమకూర్చడం వంటి వాటిని నిరోధించేందుకు నిర్ణయాత్మక చర్యలు అవసరం. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతిస్తున్న దేశాలను విమర్శించడంలో ఈ కూటమి ఎన్నడూ వెనుకాడకూడదు. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను ముప్పుగా మారింది. దానిపై మనమంతా కలిసికట్టుగా పోరాడాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.

**మనమంతా ఒకే కుటుంబం..**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'షాంఘై సహకార సంస్థ అనేది కేవలం పొరుగున్న దేశాల కూటమి మాత్రమే కాదు.. మనమంతా ఒకే కుటుంబం. భద్రత, ఆర్థికాభివృద్ధి, అనుసంధానత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవించుకోవడం, ప్రాదేశిక సమగ్రత, పర్యావరణ పరిరక్షణ.. ఇవన్నీ మన సదస్సు మూల స్తంభాలు' అని తెలిపారు. ఇక ఈ సదస్సులో భాగంగా ఉక్రెయిన్‌లో అనిశ్చితి, వాణిజ్యం తదితర అంశాలపై నేతలు చర్చించారు.

2001లో రష్యా, చైనా, కిర్గిస్థాన్, కజకిస్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల అధ్యక్షులు షాంఘై సహకార సంస్థను ప్రారంభించారు. 2005లో భారత్ ఇందులో అబ్జర్వర్‌గా చేరింది. ఆ తర్వాత 2017లో శాశ్వత సభ్య దేశంగా మారింది. ఈ ఏడాది ఇరాన్ కూడా ఈ కూటమిలో కొత్తగా చేరింది.

## రెండు రోజులు.. 4 రాష్ట్రాలు..

(మొదటిపేజీ తరువాయి)

కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. జులై 7 శుక్రవారం ప్రధాని మోదీ తొలుత ఢిల్లీ నుంచి ఛత్తీస్గడ్‌లోని రాయపూర్ వెళ్తారు. అక్కడ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత యూపీలోని గోరఖ్పూర్ వెళ్లి గీతా ప్రెస్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొంటారని సమాచారం. భారత రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన వందే భారత్ రైళ్లను మరో మూడు రూట్లలో ప్రారంభించడంతో పాటు గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ఆ తర్వాత గోరఖ్‌పూర్ నుంచి తన నియోజకవర్గమైన వారణాశికి చేరుకోనున్న ప్రధాని.. అక్కడ పలు కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అలాగే, మణికర్ణిక ఘాట్, హరిశ్చంద్ర ఘాట్ల పునరుద్ధరణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నట్టు సమాచారం. జులై 8న వారణాశి నుంచి వరంగల్ చేరుకోనున్న ప్రధాని.. ఇక్కడ విజయవాడ-నాగపూర్ కారిడార్‌తో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వరంగల్లో జరిగే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు. అనంతరం వరంగల్ నుంచి రాజస్థాన్లోని బికనేర్‌కు వెళ్లి అక్కడ పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. బికనేర్ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో పాల్గొని అక్కడి నుంచి హస్తినకు చేరుకోనున్నారు.

## జార్ఖండ్ హైకోర్టులో రాహుల్‌కి ఊరట

న్యూఢిల్లీ, జూలై 4 : కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీకి జార్ఖండ్ హైకోర్టులో ఊరట లభించింది. పరువు నష్టం కేసులో దాఖలైన పిటిషన్ హైకోర్టు విచారణ జరిపింది. రాహుల్‌పై చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఆగస్టు 16న విచారణ చేపట్టనున్నది. 2019లో కర్నాటక కోలార్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ.. ప్రధానిని ఉద్దేశించి.. 'మోదీ' ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పలు రాష్ట్రాల్లో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా పరువు నష్టం కేసులు నమోదయ్యాయి. జార్ఖండ్‌లో నమోదైన కేసు విచారణ సందర్భంగా రాహుల్‌కు హైకోర్టు మధ్యంతర ఉపశమనం ఇచ్చింది. జస్టిస్ సంజయ్ కుమార్ ద్వివేది బెంచ్ పిటిషన్‌పై విచారణ జరిపింది. విచారణ సందర్భంగా అన్ని పక్షాల వాదనలు విన్న కోర్టు.. సమాధానం ఇవ్వాలని పిటిషనర్ ప్రదీప్ మోదీని ఆదేశించింది. అదే సమయంలో రాహుల్ గాంధీకి ఊరటనిస్తూ.. తదుపరి విచారణ వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు జారీ చేసింది. రాంచీలో రాహుల్ గాంధీపై బీజేపీ నేత ప్రదీప్ మోదీ పరువునష్టం కేసు వేశారు. పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు తీర్పు నేపథ్యంలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయిన విషయం తెలిసిందే.

## నేడు ఢిల్లీకి సీఎం

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్సార్సీపీ మద్దతు కోరే ఛాన్స్ ఉందంటున్నారు. ముఖ్యంగా రాజ్యసభలో కేంద్రానికి మద్దతు కావాల్సి అనివార్యం అంటున్నారు. పోలవరం ప్రాజెక్టు సహా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించే అవకాశం ఉంది.




# తెలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు

(మొదటిపేజీ తరువాయి)

తన పదవికి రాజీనామా చేశారు. ఇక 2020 జులై 27న ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టిన సోము పదవీ కాలం కూడా ముగియడంతో పురంధేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. కాగా మొదట బీజేపీ జాతీయ కార్యదర్శిగా ఉన్న సత్యకుమార్‌కు ఏపీ పగ్గాలు అప్పగించవచ్చని ప్రచారం సాగింది. అయితే చివరకు పురంధేశ్వరినే బీజేపీ అధిష్టానం ఖాయం చేసింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి బీజేపీ జాతీయ కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు. సుమారు మూడేళ్ల పాటు ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజు తీరుపై పలు ఫిర్యాదులున్నాయి. వైసీపీ ప్రభుత్వంపై దూకుడుగా వెళ్లడం లేదన్న ఆరోపణలు వచ్చాయి. దీనికి తోడు జనసేన అధ్యక్షులు పవన్ కల్యాన్ కూడా రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. బీజేపీతో పొత్తు ఉన్నా రాష్ట్ర నాయకత్వం సహకరించడం లేదంటూ కమలం పార్టీపై విమర్శలు గుప్పించారు. అలాగే కన్నాలక్ష్మీనారాయణ వంటి సీనియర్ నేతలు పార్టీకి దూరమయ్యారు. ఈక్రమంలోనే పురంధేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. ఆమె ఎన్టీఆర్ కూతురు కావడంతో కలిసివచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటి వరకూ ఈమె బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఉన్నారు. అంతేకాక, ఒడిశాకు బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా ఉన్నారు. సోము వీర్రాజును రాజీనామా చేయించిన అనంతరం అధ్యక్ష పదవి కోసం సత్యకుమార్, సుజనా చౌదరి పేర్లు వినిపించాయి. కానీ అధిష్ఠానం పురంధేశ్వరి వైపే మొగ్గు చూపింది. చడీ చప్పుడు కాకుండా ఏపీ అధ్యక్షుడి పదవి నుంచి సోమువీర్రాజును తొలగించిన అధిష్టానం.. కొత్త అధ్యక్షురాలిగా పురంధేశ్వరిని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలైంది. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాల్సిందిగా సోము వీర్రాజును అధిష్టానం ఆదేశించింది. సోము వీర్రాజును తొలగి స్తున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఆయనకే ఫోన్ చేసి చెప్పి షాక్ ఇచ్చారు. సోమువీర్రాజును అధ్యక్ష పదవి నుంచి తొలగించి పురందేశ్వరిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పురంధేశ్వరి అమర్నాథ్ యాత్రలో ఉన్నారు.

# చిత్తూరు డెయిరీకి ప్రాణప్రతిష్ట

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన మాట ప్రకారం 20 ఏళ్ల క్రితం మూత బడిన చిత్తూరు డెయిరీని తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ డెయిరీలో 325 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు అమూల్ అంగీకరించిందని ప్రకటించారు. దీనికి శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ డెయిరీ కారణంగా ప్రత్యక్షంగా ఐదు వేల మందికి పరోక్షంగా రెండు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోకి అమూల్ సంస్థ రావడంతో చాలా మార్పులు వచ్చాయని వివరించారు. అమూల్‌లో పాలు వేస్తున్న మహిళలకు ఆరు నెలలకోసారి బోనస్‌తోపాటు లాభాలు కూడా వస్తున్నాయన్నారు. గేదె, ఆవు పాలు రేట్లు కూడా పెరిగాయన్నారు. ఈ సంస్థ రాకతో చాలా డెయిరీలకు జ్వరం వచ్చిందని వాళ్లు కూడా పాలు రేట్లు పెంచక తప్పలేదన్నారు. దీని ఫలితంగా పాడి రైతులకు నాలుగు వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందన్నారు. చిత్తూరు డెయిరీ వద్ద అమూల్ ప్రాజెక్ట్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం భూమిపూజ చేశారు. అనంతరం చిత్తూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఫొటో సెషన్, ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. దేశంలోనే రెండో అతిపెద్దదైన చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రూ.385 కోట్లతో చేపడుతున్న ఈ పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసుకున్న ప్లాంట్‌లో పది నెలల్లో ప్రాసెసింగ్ మొదలవుతుందని జగన్ వెల్లడించారు. పది నెలల్లో పాల ప్రాసెసింగ్ మొదలవుతుంది. తొలి దశలో 150 కోట్లతో పనులు ప్రాంరభంకానున్నాయని వివరించారు. దీంతో దేశంలోనే రెండో అతి పెద్దదయిన చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. హెరిటేజ్ డెయిరీ కోసం చిత్తూరు డెయిరీని కుట్రపూరితంగా మూసేశారని విమర్శించారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే చిత్తూరు డెయిరీని మూసేశారని, సొంత జిల్లానే నాశనం చేసిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మూత పడిన చిత్తూరు డెయిరీ తెరిపిస్తున్నామని.. చెప్పారు. 2024 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభించే లక్ష్యంతో లక్ష్యంతో కార్యాచరణ సిద్ధమైంది. తొలి దశలో లక్ష టన్నుల సామర్థ్యంతో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ యూనిట్ ద్వారా పాలు, పెరుగు, వెన్న, పెరుగు, పన్నీర్, మజ్జిగను ఉత్పత్తి చేయనున్నారు. మలిదశలో రూ.150 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఐస్ క్రీం పార్లర్ ను ఏర్పాటు చేస్తారు. ఆ తర్వాత దశల వారీగా పాల కర్మాగారం, వెన్న, పాలపొడి, చీజ్, పన్నీర్, యోగర్ట్, స్వీట్లు తయారీ విభాగాలతో పాటు అల్ట్రా హై ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే 25 లక్షల మంది పాడి రైతులకు లబ్ధి చేకూరనుంది. చిత్తూరులో జరిగినన భూమి పూజ కార్యక్రమంలో గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ షమల్ బాయి బి పటేల్, కైరా జిల్లా కో ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్ యూనియన్ లిమిటెడ్ విపుల్ పటేల్, రాష్ట్ర మంత్రులు, వ్యవసాయ, సహకార శాఖ స్పెషల్ సీఎస్ గోపాల కృష్ణ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజుకు బిజెపి షాక్

(మొదటిపేజీ తరువాయి)

చకచకా జరిగిపోయాయి. పైగా ఆయనను తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించి దానిని కేంద్ర మంత్రికి కిషన్ రెడ్డికి కట్టబెడతారంటూ గత కొంతకాలంగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు సోము వీర్రాజు తొలగింపుతో ఏపీ చర్చనీయాంశంగా మారింది. ఎపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజును తొలగిస్తున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఆయనకే ఫోన్ చేసి చెప్పి షాక్ ఇచ్చారు. మంగళవారం సోము వీర్రాజుకు జేపీ నడ్డా ఫోన్ చేశారు. 'మీ టర్మ్ అయిపోయింది.. మిమ్మల్ని తప్పిస్తున్నాం.. రాజీనామా చేయాలి' అని సూచించారు. బీజేపీ కార్యాలయంలో అల్లూరి సీతా రామరాజు జయంతి కార్యక్రమాన్ని సోము వీర్రాజు నిర్వహించిన కాసేపటికే ఈ షాకింగ్ న్యూస్ ఆయన వినాల్సి వచ్చింది. ఏపీలో ఇటీవలి కాలంలో ఆయనపై కొందరు బీజేపీ నేతలు ఆగ్రహంతో ఉన్నారు. అదీ చాలదన్నట్టు కన్నా లక్ష్మీనారాయణ పార్టీని వీడటానికి కూడా కారణం సోమూ వీర్రాజేనన్న టాక్ నడిచింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడి మార్పు ఆవశ్యకమని అధిష్టానం భావించినట్టు తెలుస్తోంది. ఇక ఏపీ బీజేపీ అధ్యక్షుడి రేసులో సత్యకుమార్, సుజనా చౌదరి పేర్లు వినిపిస్తున్నాయి. సోమును రాజీనామా చేయాలని సూచించినట్లుగా చెబుతున్నారు.

**బాధేం లేదు.. : సోము వీర్రాజు**

ఏపీ బీజేపీ చీఫ్‌గా పురంధేశ్వరి నియామకాన్ని స్వాగతిస్తున్నట్లు బీజేపీ నేత సోము వీర్రాజు తెలిపారు. మార్పులు చేర్పులపై తనకు బాధ లేదని.. ఒక కార్యకర్తగా కూడా పార్టీ కోసం పని చేస్తానని అన్నారాయన. అలాగే.. పురంధేశ్వరి నాయకత్వంలో అందరం కలిసి పని చేస్తాం అని ఆయన ప్రకటించారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా పదవీ కాలం ముగియడంతో ఆయనకు మరో ఛాన్స్ ఇవ్వకుండా బాధ్యతల నుంచి తప్పించి.. దగ్గుబాటి పురంధేశ్వరిని నూతన అధ్యక్షురాలిగా ప్రకటించింది బీజేపీ అధిష్టానం.

# సీనియర్ ప్యాకేజీ స్టార్..!

(మొదటిపేజీ తరువాయి)

చిరంజీవి వ్యక్తిత్వాన్ని కించపరిచిన నైజం జోగయ్యది అని దుయ్యబట్టారు. చిరంజీవి సీట్లు అమ్ముకున్నారని మాట్లాడిన జోగయ్యను పవన్ కల్యాణ్ సమర్థిస్తారా..? సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. రేపు పవన్ కల్యాణ్, చంద్రబాబుకు ఇదే పరిస్థితి జోగయ్య ద్వారా ఎదురుకావడం ఖాయమని జోస్యం చెప్పారు. మరోవైపు హరిరామజోగయ్య బహిరంగ లేఖ రాశారు మంత్రి గుడివాడ అమర్నాథ్.. మా నాన్న గారితో మీకున్న పరిచయాలను దృష్టిలో ఉంచుకుని గుడివాడ గుర్నాథరావు గారి కొడుకుగా ఈ ఉత్తరం రాస్తున్నాను. మీకు ఇలాంటి ఉత్తరం రాస్తున్నందుకు బాధగానే ఉన్నా, మీరు ఎంత స్థాయికి దిగజారిపోయారో, మీరే సమాజంలో నిరూపించుకున్న తర్వాత, ఇక నాబోటి వారికి మీకు సమాధానం చెప్పక తప్పటం లేదు. ఏ మనిషికైనా వయసు పెరిగేకొద్దీ సంస్కారం పెరుగుతుందని అంటారు. మీకు మాత్రం పవన్ కల్యాణ్ సాంగత్యంతో వయసు పెరిగేకొద్దీ అశ్లీలత పెరుగుతోంది. కాబట్టే, ఇలాంటి చెత్త ఉత్తరాలను జనం మీదకు వదిలి మీరు కూడా స్వాతిరెడ్డి అలియాస్ స్వాతి చౌదరితో పోటీపడాలని నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. ఇక, జోగయ్య గారూ.. సన్సేషన్ కావటం కోసం అడ్డమైన వాగుడు వాగి, టీవీలకు, పత్రికలకు, సోషల్ మీడియాకు అందులో కూడా ప్రత్యేకించి ఎల్లో మీడియాకు మీరు మేత అందించాలనుకుంటున్నారు. మీ దిగజారుడుతనం పగవాడికి కూడా వద్దు. చంద్రబాబుకు దత్తపుత్రుడైన పవన్ మీద మీకు ధృతరాష్ట్ర ప్రేమ ఉంటే ప్రయోజనం ఏమిటి..?. పవన్ పుట్టిందే బాబు కోసం. పవన్ పెరుగుతున్నదే ఎల్లో మీడియాలో. పవన్‌కు నిర్మాతలంతా బాబు మనుషులే. మరి మీరు కూడా మరో ప్యాకేజి స్టార్ కావడానికి వీలుగా బాబుని, బాబు మీడియాని, బాబు వర్గాన్ని సంతోషపరచడానికి ఈ చీప్ టాక్టిక్స్ ప్రదర్శిస్తున్నారని భావించాలా..? అని నిలదాశారు.. ఎంతో గొప్ప రాజకీయ జీవితాన్ని అనుభవించిన మీ పట్ల వ్యక్తిగతంగా మాకు ఏ రకమైన శతృత్వంగానీ, వ్యతిరేకతగానీ లేదు. కానీ, మీ రాతలు, మీ భావాలు, మీ దిగజారుడుతనాన్ని సూచిస్తున్నాయని, మీ పద్ధతి బాగుందో, లేదో, కనీసం మీ పిల్లల్ని, మీ శ్రేయోభిలాషులను కనుక్కుని మీరు విచక్షణతో, విజ్ఞతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అంటూ లేఖలో పేర్కొన్నారు మంత్రి గుడివాడ అమర్నాథ్.

# కేంద్రాన్ని నిలదీయడంలో టీడీపీ, వైసీపీలు విఫలం

- 15 రోజుల్లోగా నిర్వాసితుల సమస్యలు తేల్చాలి
- పోలవరం పోరుకేక ముగింపు సభలో హెచ్చరిక

విజయవాడ, జూలై 4 (మనం న్యూస్): పోలవరం నిర్మాణం విషయంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు మారారని.. కానీ అతీగతి లేదని సీపీఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు వ్యాఖ్యలు చేశారు. అలాగే పోలవరం నిర్వాసితులను కూడా నిండా ముంచారన్నారు. మంగళవారం పోరుకేక ముగింపు సభలో మాట్లాడుతూ.. పోలవరం 2025 డెడ్ లైన్ అంటున్నారని.. అది పూర్తవుతుందో లేదో డౌటే అని అన్నారు. పోలవరం ఆలస్యానికి కారణం ఎవరని ప్రశ్నించారు. సీఎం జగన్ పోలవరం ముంపు బాధితుల పక్షాన ఉన్నారా లేక కాంట్రాక్టర్ల పక్షాన ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. మరో 15 రోజుల్లో ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమాలు చేపడతామని బీవీ రాఘవులు హెచ్చరించారు. ఎలక్షన్‌కు దండుకోవడమే పోలవరం అని అన్నారు. కేంద్రాన్ని అడగకుండా గత ఐదేళ్లు టీడీపీ మోసం చేసిందని విమర్శించారు. త్యాగం చేసేది పోలవరం నిర్వాసితులు.. అనుభవించేది మనమన్నారు. పోలవరం నిర్వాసితులు త్యాగం చేశారు కాబట్టి ప్రజలంతా వారికి అండగా నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమానికి సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. గతంలో పోలవరంలో వరద వస్తే చెట్ల కింద తలదాచుకొనే పరిస్థితి ఉండేదని.. తిండిలేక అల్లాడిపోయారని.. అయినా ప్రభుత్వం వారిని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. పోలవరం నిర్వాసితులు వరద వస్తే మునిగిపోతుంటే సమాజానికి మానవత్వం లేదా.. మనకోసం భూములిచ్చి త్యాగం చేస్తుంటే మనం స్పందించాల్సిన బాధ్యత లేదా అని అడిగారు. రాబోయే రోజుల్లో వరదలొస్తే పోలవరం ముంపు గ్రామాలు మునిగిపోతాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ముంపు బాధితులకు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు లబ్ది చేకూర్చేందుకే ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని.. పోలవరం ముంపు బాధితులు కనబడడం లేదా అంటూ ప్రశ్నించారు. గిరిజనులు అన్యాయం కావడానికి మొదటి ముద్దాయి కేంద్ర ప్రభుత్వమే అని అన్నారు. కేంద్రం ఇవ్వకపోతే పోరాడాల్సింది రాష్ట్ర ప్రభుత్వమే అని.. బ్రతిమిలాడుకోవడం దేనికి అని నిలదీశారు. తెలుగు వాడి హక్కుల కోసం పోరాడిన చరిత్ర మనది అని.. ఇప్పుడు పిరికివాళ్లలా మారారని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం మధ్య మిలాఖతు ఏంటని అడిగారు. సీఎం జగన్ పదే పదే పేదలు, ధనికుల మధ్య పోరాటం జరుగుతుందని అంటున్నారన్నారు. గోదావరి ముంపు గ్రామాల అన్నింటికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించిందా అని చాలా మంది అడుగుతున్నారని.. ప్రభుత్వానిది తప్పు ఉంది కాబట్టే స్పందించడం లేదని తెలిపారు.

## నేతాజీ తరహాలోనే అల్లూరి పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు.

**కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తి: సీఎం కేసీఆర్**

అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తిని తెలియజేశాయని సీఎం కేసీఆర్ అన్నారు. ''బ్రిటీష్ బంధనాల నుంచి భారతమాత విముక్తి కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరి. అల్లూరి గొప్పతనాన్ని.. చరిత్రను ముందు తరాలకు తీసుకెళ్లాలి. అల్లూరి సీతారామరాజు దైవాంశ సంభూతుడని భావిస్తా. మహా కవి శ్రీశ్రీ అల్లూరి గురించి రాసిన 'తెల్లవారి గుండెల్లో నిదురించిన వాడా.. మాలో నిదురించిన పౌరుషాగ్ని రగిలించిన వాడా' సినిమా పాట చాలా పాపులర్ అయింది. ఆ పాటను నేను చాలా ఇష్టంగా వినేవాడిని. 26 సంవత్సరాల పిన్న వయసులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భరతజాతి చెప్పుకొనే ఎంతో మంది అమరవీరుల సరసన మేము తక్కువ కాదు అని మన తెలగుజాతిని నిలబెట్టిన గొప్ప మహనీయుడు అల్లూరి'' అని సీఎం కేసీఆర్ కొనియాడారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అల్లూరి ఒక వర్గానికే పరిమితమైన వ్యక్తి కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు విస్మరించలేని క్షత్రియ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి వీరుడు మాత్రమే కాదు.. వైద్యుడు, ఆధ్యాత్మిక వేత్త కూడా అని పేర్కొన్నారు. 125వ జయంతి వేళ అల్లూరికి దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు.

మంగళవారం ఉదయం హకీంపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ తమిళి సై, సీఎం కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, నవీన్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డీజీపీ అంజనీ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, మేడ్చల్ కలెక్టర్ తదిరులు ఉన్నారు.

### 9న ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్‌కు

## వర్చువల్ విధానంలో సీఎం శంకుస్థాపన

తిరుపతిటౌన్, జూలై 4, మనం న్యూస్: ఈనెల 9న ఒబెరాయ్ గ్రూపు ఆఫ్ హోటల్స్ సంబంధించి కడప జిల్లా గండికోట నుండి వర్చువల్ విధానంలో తిరుపతి పట్టణంలోని ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు - అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హోటల్ కు కేటాయించబడిన స్థలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేయనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్ల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అధికారులతో సమీక్షిస్తూ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఉదయం ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారి హోటల్ తిరుపతి పట్టణంలో నిర్మించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి గండికోట నుండి వర్చువల్ విధానంలో శిలా ఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేయనున్నారని అని తెలుపుతూ పర్యాటక శాఖ వారు ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీస్ (పేరూరు- అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హోటల్‌కు కేటాయించిన ప్రాంతంలో పర్యాటక శాఖ వారు జర్మన్ షెడ్ తదితర ఏర్పాట్లు చేయాలని, ఏపీ ఎస్పీడీసీఎల్ వారు నిరంతర విద్యుత్తు ఏర్పాటుతో జనరేటర్ ఏర్పాటు చేయాలని, ఫైబర్ నెట్ కనెక్టివిటీ అంశాలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఆలసత్వం వహించరాదని ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, పర్యాటకశాఖ ఆర్డీ రమణ ప్రసాద్, పర్యాటక కార్పొరేషన్ డివియం గిరిధర్, జిల్లా టూరిజం అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా ఫొటో పెట్టుకోవద్దు

ముంబయి, జూలై 4 : మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌ను ఉద్దేశించి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యాలు చేశారు. తనకు నమ్మక ద్రోహం చేసిన వాళ్లు తన ఫొటో వినియోగించవద్దని స్పష్టం చేశారు. భాజపా-శివసేన ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ఎన్సీపీ నేత అజిత్ పవార్.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల తర్వాత శరద్ పవార్ ఈ విధంగా స్పందించారు. 'పార్టీకి జాతీయ అధ్యక్షుడైన నేను, రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ మాత్రమే నా ఫొటో ఉపయోగించుకోవచ్చు. తన ఫొటోను ఎవరు ఉపయోగించుకోవాలో నిర్ణయించే హక్కు తనకు ఉంది. నా భావజాలాన్ని వ్యతిరేకించేవారు, నాతో సిద్ధాంతపరంగా విభేదించేవారు నా ఫొటోను వాడవద్దు' అని శరద్ పవార్ పేర్కొన్నారు. ఎన్సీపీ నేత అజిత్ పవార్తోపాటు మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు భాజపా-శివసేన ప్రభుత్వానికి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా, మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామాలతో ఎన్సీపీ పార్టీ రెండుగా చీలిపోయినట్లయ్యింది. అనంతరం తమదే అసలైన ఎన్సీపీ అంటూ ఇరు వర్గాలు ప్రకటించుకున్నాయి. ఈ క్రమంలో ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న జయంత్ పాటిల్ను తొలగిస్తున్నట్లు అజిత్ వర్గం పేర్కొనగా.. అజిత్తోపాటు ఆయనతో వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్కు జయంత్ పాటిల్ విజ్ఞప్తి చేయడం గమనార్హం.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న సీఎంకి ఘనస్వాగతం

తిరుపతి, జూలై 4, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 09.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి ఘన స్వాగతం లభించింది. వీరి వెంట రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు సిదిరి అప్పలరాజు, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజని ఉన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి వర్యులు పెద్ది రెడ్డి రామ చంద్రా రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమ ణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి కె బాలాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లురు పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేదురుమల్లి రాంకుమార్, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాషా, ఆర్డీవోలు రామారావు, కనక నరసరెడ్డి గా. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నా రు.అనంతరం 9.55 గం. లకు చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్ళారు. వీరి వెంట ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిదిరి అప్పల రాజు ఉన్నారు.





## ద్రవిడ వర్శిటీలో ఘనంగా అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు





కుప్పం, జూలై 4, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం హిస్టరీ ఆర్కియాలజీ అండ్ కల్చర్ విభాగం ఆచార్య అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను వర్శిటీ ఎమెనో హౌస్లో ఘనంగా నిర్వహించారు. వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, ఆచార్య అరవింద్ కుమార్, డా.ఇ.హర్షవర్ధన్లు అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణు గోపాల్ రెడ్డిలు ఆయన జయంతి సందర్భంగా స్మరించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టాలని ధృడమైన ఆకాంక్షతో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకో వడం భారతీయులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాంటి వారిలో మన తెలుగు వారైన అల్లూరు సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అని అన్నారు. అల్లూరు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని అన్నారు. సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని కొనియాడారు. అదేవిధంగా తాను అల్లూరు వారు తిరిగిన అటవీ ప్రాంతాల్లో తిరగడం జరిగిందని తన అను భవాల్ని పంచుకు న్నారు.డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోక నాథం మాట్లాడు తూ... సైన్స్పరంగా అల్లూరికి మూలికా శాస్త్రంపై చాలా పట్టుందని తెలిపారు. మూలికా విద్య వలనే అటవీ ప్రాంత ప్రజలకు చాలా దగ్గరయ్యారని అన్నారు. కేవలం 27 ఏళ్ళ వయస్సులోనే నిరక్ష్య రాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహాశక్తిని ఢీ కొన్నారని అన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న డా.ఇ.హర్షవర్ధన్ మాట్లాడు తూ... అల్లూరికి మూలికా శాస్త్రం, బంగారు తయారు చేయడంపై చాలా మక్కువ ఉండేదని అన్నారు. ఒక వైపు చదువు, విజ్ఞానం, బ్రిటీష్ వ్యతిరేకవాదం, భారతదేశ పరిస్థితి గురించి, ఉధృతమైనటు వంటి జాతీయవాదం ధోర ణిపై కూడా ఆయనకు అవగాహన ఉండేదన్నారు. తునిలో వారి నాన్న గారు చనిపోవడం, సంపాదన లేకపోవడం, నర్సీప ట్నం వచ్చి చిన్న చిన్న పనులు చేసుకునేవారని అన్నారు. అప్పటికే కాషా యం కడుతారని, కాషా యం కట్టగానే ట్రైబల్స్ అందరూ స్వామి వచ్చారని, కష్టాలు తీరుస్తారని నమ్మారని అన్నారు. అప్పటికే 20 సంవత్స రాలు వయస్సు ఉన్న సీతారామరాజు కంటి ముందే ట్రైబల్స్పై జరుగు తున్న అనేక దోపిడీలను ఆయన అడ్డుకున్నారని తెలిపారు. 1918 నుంచి 1920 దాకా ట్రైబల్స్లో గడపడం జరిగిందన్నారు. వీరందరికీ బాణాలు వేయడం, తుపాకులు కాల్చడం వంటివి ట్రైనింగ్ ఇచ్చారని.. దీంతో బ్రిటీషు వారు అల్లూరిపై నిఘా పెంచడం జరిగిందన్నారు. 1922 మార్చి, ఏప్రిల్ మాసాల్లో పూర్తిగా బ్రిటీషు వారిపై తిరుగుబాటును ప్రారంభించి.. బ్రిటీషు వారిని ఎదరించడం జరిగిందన్నారు. అయితే అల్లూరి పోలీసు స్టేషన్లపై దాడి చేసి తుపాకులు, సామాగ్రిని ఎత్తుకెళ్ళేవారని.. నిరాయుధా లుగా ఉన్న పోలీ సులను ఆయన ఎప్పుడూ చంపలేదని తెలిపారు. అదేవి ధంగా పోలీసు స్టేషన్లో ఆయన ఆయుధాలు తీసుకెళ్తున్నట్లు రాసి సంతకం చేసేవారని తెలిపారు. దీంతో బ్రిటీషు వారు ఆయుధాలను దాచిపెట్టేవారని అన్నారు. బ్రిటీషు వారిని ఎదిరించలేమని దేశవ్యాప్తంగా అందరి మెదడులో ఉండే దని.. అలాంటప్పుడే అల్లూరు బ్రిటీషు వారు నా ఎడమ కాలి చెప్పుతో సమానమని చెప్పిన ఘనుడని తెలిపారు. చివరి 7 మే 1924న అల్లూరు బ్రిటీషు వారికి తాను ఉన్న చోటు తెలిపి చర్చలకు రావాలని పిలిచారని.. అయితే బ్రిటీషు వారు ఏ మాత్రం మాట్లాడకుండా అల్లూరిని చెట్టుకు కట్టి కాల్చేయడం జరిగిందని.. కాల్చేసిన తరువాతనే బ్రిటీషు వారు ఆయన ఫోటోలు తీశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది,పి ఆర్ ఓ దుర్గా ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందాలనే ఈ జగనన్న సురక్ష

- జగనన్న సురక్షలో సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తున్నాము
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి, జులై 4, మనం న్యూస్ : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులై వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేవనే కారణంతో సంక్షేమ పలాలు అందుకోని వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుందని చంద్రగిరి శాసనసభ్యులు డాచెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతిలోని సచివాలయాలవద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, జట్పీటీసి యుగంధర్ రెడ్డి, యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి,హాజరై సర్టిఫికేట్లు అందచేశారు.ఈ సందర్బంగా హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పేదవాళ్లకు చేసిన మేళ్లకు ఋణం తీర్చుకోవల్సిన బాధ్యత మీపై ఉన్నదన్నారు. రాష్ట్రంలో జగనన్న, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్న అధికారంలోకి రావడానికి మీ యొక్క అందరి కృషి అవసరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటికే 98% వరకు పూర్తి చేశారని, అర్హత ఉండి కూడా ఏ పేదవాడు కూడా సంక్షేమ పథకాలు అందకుండా ఉండిపోకూడదనే ఉద్దేశం తో ఈ జగనన్న సురక్ష కార్యక్ర మం రూపొందించడం జరిగిందన్నారు. ప్రజాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులను ఇంటింటికి, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మరింత చేరువ చేస్తూ దానిలో భాగంగానే పథకాలకు ఇంకా ఎవరైన అర్హత వున్నారా అనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి తీసుకొచ్చా రని, అన్ని సర్టిఫికెట్లు ఉచితంగా అందిం చడం జరుగుతుందని హర్షిత్ రెడ్డి తెలిపారు. జట్పీటీసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల న్నిటిలో ఇంకా కూడా కొన్ని కారణాల వలన లబ్ధి పొందని వారు ఉన్నారని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు కొన్ని లేకపోవడం ద్వారా సంక్షేమ ఫలాలు అందుకోలేక పోతున్నారనే విష యాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం 11 రకాల ముఖ్యమైన సర్టిఫికెట్లను అవసరమైన వారికి ఉచితంగా అందిం చేందుకే ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. యంపిపి హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చాలనే దృడ నిశ్చయంతో ఉన్నారని, ఇప్పటికే అనేక పథకాల ద్వారా ప్రజలకు చేరువయ్యారని, ఎవరైనా నిజమైన పేదవాడు ప్రభుత్వ పథకాలు అందుకోకుండా ఉండ కూడదనే ఉద్దేస్తుందో జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించడం జరిగి ందన్నారు. యపిడిఓ రమేష్ బాబు మాట్లాడుతూ తాము చదువే రోజుల్లో కుల, ఆధాయ తదితర సర్టిఫికేట్స్ కావాలంటే ప్రభుత్వ కార్యలయాల చుట్టు తిరేగే వాళ్ళ మని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. మీవద్దగే వచ్చి సర్టిఫికేట్స్ ప్రభుత్వం అందిస్తోంద న్నారు. ఈ కార్య క్రమంలో వైస్ యంపిపి వెంకట రత్నం, మణియాదవ్, సీహెచ్ రెడ్డెప్ప, పానేటి చెంగల్రా యులు, కసా గోపాల్, నాగభూషణం, డిల్లీశ్వర్, సచివాలయ కార్యదర్శి శిరీష, విఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది రఘు, నాగదుర్గా, మాధవి, లావణ్య, సేతు మాధవి, ప్రియాంక, సుధరాణి, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



## గో సంరక్షణ ట్రస్టుకు ఒక లక్ష రూపాయలు విరాళం



కాణిపాకం, జూలై 4, మనం న్యూస్: శ్రీ స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం - 1,00,000/- రూపాయలు, (ఆన్లైన్ చెల్లింపు)దాత - శ్రీ మంజు వాణి , పోరుమామిళ్ల, కడప జిల్లా వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం



కుప్పం, జూలై 4, మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జన్మదిన కార్యక్రమాన్ని బి ఏ గ్రూప్ నందు చరిత్ర శాఖ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ జింక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజన ప్రజలపై చేసిన దౌర్జన్యాలను సీతారామరాజు పోరాటాలను బ్రిటిష్ వారిపై చేసిన తిరుగు బాటును విద్యార్థినీ విద్యార్థులకు గుర్తు చేశారు అలాగే బి ఏ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ అయిన నాగరాజు మాట్లాడుతూ సీతారా మరాజు అనుసరించిన యుద్ధ పద్ధతులను బ్రిటిష్ వారు దౌర్జన్యాలను ఏ విధంగా ఎదుర్కొన్నాడు చక్కగా వివరించారూ అలాగే ఆంగ్ల ఉపాధ్యాయులు నారాయణమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ వారు అనుసరించు విధి విధానాల వారి దౌర్జన్యాలను గిరిజనులను అనుసరించే విధానం గిరిజనులు పడిన బాధల గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు వెంకటాచలం, అర్థశాస్త్ర అధ్యాపకులువినోద్ మరి యు పౌర శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐ ఆనందరావు మృతికి అంజలి ఘటించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



చంద్రగిరి, జూలై 4, మనం న్యూస్ :అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్ సిఐ గా పని చేస్తున్న ఆవుల ఆనందరావు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు.అనంతపురం పభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసినతరువాత మృతదేహాన్ని అతని స్వగ్రామమైన చంద్రగిరి మండలం కల్ రోడుపల్లె గ్రామానికి తీసుకొచ్చారు.విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మంగళవారం ఉదయం కల్ రోడ్డుపల్లె చేరుకొని ఆనందరావు కు అంజలి ఘటించారు.అనంతరం ఆనందరావు కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు అండగా ఉంటామని అధైర్య పడవ ద్దని ధైర్యం చెప్పారు. చంద్రగిరిపిటిసీ,తిరుపతి,కోడూరు,, పొద్దుటూరు, ధర్మవరం, ప్రస్తుతం తాడిపత్రి లలో సిఐగా పని చేస్తున్నాడు. తాను ఎస్ఐగా నుంచి పనిచేసిన ఏ పోలీస్ స్టేషన్ అయినా సరే ఫ్యాక్షన్ ఏరియా స్టేషన్లలోనే పనిచేశాడు. పొద్దు టూరు నుంచి తాడిపత్రికి బదిలీ అయి తొమ్మిది నెలలకు కావ స్తున్న ఉద్యోగరీత్యా ఎక్కడ అధైర్యపడలేదు.తాడిపత్రిలో ఆది వారం రాత్రి డ్యూటీలో ఉంటూ ఇంటికి వెళ్లి అర్ధరాత్రి ఆత్మ హత్య చేసుకున్నాడని తెలిసింది. ఆనందరావుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.నివాలి అర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తో పాటు నాయకులు వైఎస్ యంపిపి వెంకటరత్నం,పుట్టా మధు, పానేటి చెంగల్రాయులు, గోపాల్, నాగభూషణం, ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు మనకందరికి ఆదర్శనీయులు

- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 4, మనం న్యూస్ : ప్రజలకోసం బ్రిటీషు వారిపై పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు మనందరికి ఆదర్శనియులని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అల్లూరి 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ మణ్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నుంచి మనమెంతో నెర్చుకో వాలని, ఆయుధలు కూడా లేని ఆ సమయంలో గిరిజన ప్రాంత ప్రజలకోసం ధైర్యంతో బ్రిటీష్ వారిపై పోరాడిన పోరాట పటిమ స్ఫూర్తి దాయమన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతిని రాష్ట్ర పండుగగ జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయంచడం సంతోషదా యకమన్నారు. స్వాతంత్ర్య ఉధ్యమానికి చేయుతనిచ్చిన మహనీ యులను స్మరించుకోవడం, వారి ఆశయాలను పాటించడం మనందరి కర్తవ్యమని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు మన తెలుగుబిడ్డ కావడం మనందరికి గర్వకారణమని, పేద ప్రజల కోసం ఆయన పోరాట పటిమ చరిత్రలో నిలిచిపో యింద న్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, ఆరణి సంధ్య, నరేంద్రనాథ్, కోటూరు ఆంజీనేయులు, బోకం అనీల్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, రుద్రరాజు శ్రీదేవి, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, డిఈ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ బాబును కలసిన కంగుంది సర్పంచ్

- టీడీపీ నాయకులు



కుప్పం, జూలై 4, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబం ధించి కంగుంది పంచాయతీ సర్పంచ్ సంపూర్ణ దనశేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బి ఆర్ డి హాస్పిటల్ అధి నేత సురేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలసినారు : ఈ సంద ర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ కుప్పంలో చంద్రబా బుకు లక్ష ఓట్ల మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలని నాయకులకు కార్య కర్తలకు విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో కంగుంది పంచాయతీ సర్పం చ్ సంపూర్ణ దనశేఖర్, వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, యూనిట్ ఇంచార్జి దివాకర్, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, వార్డు మెంబర్ సంతోష్, మాజీ వైస్ సర్పంచ్ బాబు, నాగభూషణం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యమే జగనన్న సురక్ష

- ఎంపీపీ మామిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి



చంద్రగిరి, జూలై 4, మనం న్యూస్ : సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారం లక్ష్యమే జగనన్న సురక్ష పథకం అని ఎంపీపీ మామిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నరశింగాపురం పంచాయతీలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి తహశీల్దార్ శిరీష, ఈవోపీఆర్డి శశిరేఖ, జడ్పిటిసి చిలకూరి యుగంధర్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులైన నిరుపేదలకు పథకాలకు సంబంధించి, సర్టిఫికెట్లు లేదా సంక్షేమ పథకాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన ఆ పరిష్కరించేందుకై జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. తహశీల్దార్ శిరీష మాట్లాడుతూజగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాలు సంబంధించి జనన, మరణ, కుల, ఆదాయం, రేషన్ కార్డు, హౌస్ హోల్ డివిజన్, సిసిఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డులను మార్పులు, ఫ్యామిలీ మెంబర్, మ్యారేజ్ సర్టిఫికెట్లు సచివాలయంలో జగనన్న సురక్ష పథకంలో ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగానే ప్రజలకు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. జడ్పి టిసి చిలకూరి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఫిర్యా దుల కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానంగా ఈ పథకంలో వర్తిస్తుందని అన్నారు. అనంతరం గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు నమోదు చేసుకుని, సచివాలయన పరిధిలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, పథకాలకు సంబంధించి సమస్యలు పరిష్కరించడం జరిగింది. మండల కో ఆప్షన్ మెంబర్ ఔరంగజేబు ఎంపిటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్, సర్పంచులు రేవతి ప్రకాష్ రెడ్డి, చెంచు రత్నం, వీఆర్వో విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్వీ రంగారావు 105వ జయంతి వేడుకలను నిర్వహించిన

# రాయలసీమ రంగస్థలి కే.ఎన్.రాజా

- కళాకారుల నడుమ కళా కౌముది అవార్డు అందుకున్న డాక్టర్ షేక్ ఫరీద్ బాబా దంపతులు

రేణిగుంట, జూలై 4, మనం న్యూస్: ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, రచయిత. నట కిరీటి ఎస్వీ రంగారావు 105వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఆత్మీయ కళాకారుల సమక్షంలో కే.బీ. ఆర్ కళాక్షేత్రం నందు అత్యద్భుతంగా నిర్వహించారుముందుగా అతిథుల మహారాజుల చేత ఎస్వీ రంగారావు చిత్రపటానికి పూలమాలను వేసి జ్యోతి ప్రజ్వలను వెలిగించి రెండు నిమిషాలు శాంతిపూర్వకంగా మౌనాన్ని పాటించి జోహార్ ఎస్వీ రంగారావు అంటూ స్లోకన్సుతో వారిని గుర్తు తెచ్చుకొని వారిపై ఉన్న గౌరవాన్ని ప్రేమ అభిమానాన్ని తెలియపరుస్తూ నాటకారంగా దిగ్విజయ నటుడుగా ఎన్నో పాత్రలను సన్నివేశాలను చరిత్రలో నిలిచిన వట్టి నటులలో ఒకరిగా నిలిచి గొప్ప గుర్తింపుని పొందిన వ్యక్తిగా ఎస్వీ రంగారావు నిలిచారని ఇంతటి గొప్ప మహానటుడు ఏ జన్మలో మనం పొందలేమని తన నటనలతో డైలాగులతో గొప్ప గొప్ప పాత్రను వేసి ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారని సభాముఖంగా కళాకారులు వారి యొక్క గొప్పతనాన్ని ఖ్యాతిని మాటల్లో పద్యాల రూపంలో తెలియప రుచుకు న్నారు .అనంతరం రేణిగుంట ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మరియు సతీమణి సేవ పురస్కార అవార్డు గ్రహీత షేక్ హసీనా బానును దంపతులను శాలువ పుష్పగుచ్ఛముతో ఘనంగా సత్కరించి రాయలసీమ రంగస్థలి వారి ఆధ్వర్యంలో ఎస్.వి రంగారావు స్మారక కళా కౌముదిఅవార్డును అందజేసి కుల మతభేదాలకు అతీతం గా ఎన్నో సేవలను తన పింఛన్ డబ్బులతో నిరంతరం గొప్ప మనసుతో సేవలను అందిస్తున్నటువంటి డాక్టర్ షేక్ ఫరీద్ బాబా వారి యొక్క సేవ పుస్తకాన్ని అత్యద్భుతంగా రచించి ప్రచురించి పుస్తకావిష్కరణను కల దిగ్గజాల నడుమ ఆవిష్కరించారు అవార్డు గ్రహీతలు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా సతీమణి సేవ పురస్కార అవార్డు గ్రహీత షేక్ హసీనా భాను ఎస్వి రంగారావు గురించి మాట్లాడుతూ కృష్ణా జిల్లా, నూజి వీడులో జన్మించిన మూడు దశాబ్దాల పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 300 చిత్రాలకు పైగా నటిం చారని. రావణుడు, హిరణ్య కశివుడు, ఘటోత్కచుడు, కంసుడు, కీచకుడు, నరకాసురుడు, మాంత్రికుడు లాంటి ప్రతి నాయక పాత్రలలోనే కాక, అనేక సహాయ పాత్రలలో తనదైన నటనతో ముద్ర వేశారని పాతాళ భైరవి, మాయాబజార్, నర్తనశాల ప్రముఖ పాత్రలు పోషించిన భారత రాష్ట్రపతి బహుమతే కాక ఇండోనేషియా ఫిల్మ్ ఫెస్టివల్ బహు మతి కూడా అందుకున్నారని ఆయన దర్శకత్వం వహించిన మొదటి చిత్రం ద్వితీయ ఉత్తమ చిత్రం గా, రెండవ చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది బహుమ తులను సొంతం చేసుకున్నాయని విశ్వనట చక్రవర్తి, నట సార్వభౌమ, నటసింహ మొదలైనవి ఆయన బిరుదులుగా పిలవబడుతాయని ఇంతటి గొప్ప మహనీయుడు మహానటుడు ఎస్.వి రంగారావు 105వ శత జయంతి వేడుకలలో తమకు కళా అంటే లోకానికి ఒక వెలుగు కౌముదిఅంటే వజ్రం కన్నా విలువైన అర్థమని ఇంతటి గొప్ప కళా కౌ ముది అవార్డు లభించడం ఎంతో పుణ్యంగా భావిస్తున్నామని తమ పుస్తక ఆవిష్కరణని పలువురు పెద్దలకు సమక్షంలో జర్పించడం అలాగే తమతోపాటు అవార్డు అందుకున్న కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన రాయలసీమ రంగస్థలి వారికి జీవితాంతం రుణపడి ఉంటామని మా యొక్క సేవలను బాధ్యతలు ఇంకా పెంచినందుకు ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేశారు. ఈ మహోన్నత కార్యక్రమంలో కొత్తపల్లి మునిరత్నం, కేఎన్‌రాజా, గుండాల హరినాథ్, సుబ్రహ్మణ్యం,కళాకారులు నాటకరంగా విధ్వంసులు పాల్గొన్నారు.



## చెంబకూరులో పల్లె నిద్ర కార్యక్రమం



రామసముద్రం, జూలై 4, మనం న్యూస్: చెంబకూరులో పల్లె నిద్రా కార్యక్రమం.మండలంలోని చెంబకూరు పంచాయితీలో రామసముద్రం పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ గ్రామస్తులతో మాట్లాడుతూ,గ్రామ ప్రజల భద్రతా రీత్యా పల్లె నిద్రా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి రోజు రాత్రి ఒక్కొక్క పల్లెలో నిద్రించి వారి సమస్యలు తెలుసుకొని ప్రజలకు మేము మీతో ఉన్నామని తెలియ చెయ్యడమే ఈ కార్యక్రమం యెక్క ఉద్దేశమని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం వలన ప్రజలకు అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం తో ప్రజలు ప్రశాంతంగా ఉంటారని ఎస్సై అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చెర్మెన్ జి కె చంద్ర, కో ఆప్షన్ సభ్యుడు శంషీర్, విజయ్ రాజు,శ్రీని వాసులు, అంజి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఐ ఆనందరావు మృతి బాధాకరం

- పులివర్తి నాని



చంద్రగిరి, జూలై 4, మనం న్యూస్ : తాడిపత్రి పట్టణంలో సిఐగా విధులు నిర్వహిస్తున్న చంద్రగిరి మండలం, కల్ రోడ్డు పల్లెకు చెందిన ఆనందరావు మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం సిఐ ఆనందరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యం చెప్పారు. గ్రామంలో అందరికి చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ సహకారాలు అందించేవాడని ఆయన అన్నారు. పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ భాష, ఏజీ పల్లి బాల, పాల్గొన్నారు.

## యువతి తండ్రిపై యువకుడు దాడి



మదనపల్లి క్రైమ్, జులై 4, మనం న్యూస్ : తన బిడ్డను వేధిస్తున్న యువకున్ని అడ్డుకోబోయిన తండ్రిపై ఆ యువకుడు దాడి చేసి గాయ పరిచాడు. మదనపల్లె మండలం వేంపల్లిలో మంగళవారం చోటు చేసుకున్న ఘటనపై బాధితులు రూరల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వేంపల్లికి చెందిన ఓ మైనార్టీ యువతిని అదే వీధిలో ఉంటున్న మాదన్ అనే యువకుడు (రోమియో) వేధించాడు. దీనిని గమనించిన యువతి తండ్రి ఎస్ సుభాన్ (63) అడ్డుకున్నాడు. ఆగ్రహించిన యువకుడు ఆ యువతి తండ్రిపై బండరాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో కోలు కుంటున్నాడు. ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# లారీ ఢీకొని వృద్ధుడు దుర్మరణం

- డ్రైవర్ కు దేహశుద్ధి చేసిన స్థానికులు



మదనపల్లి క్రైమ్, జూలై 4, మనం న్యూస్ : లారీ ఢీకొని వృద్ధుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన మంగళవారం నీరుగట్టువారిపల్లిలో చోటుచేసుకుంది. ఘటన కు సంబంధించి వన్ టౌన్ సీఐ మహబూబ్ బాషా, ఎస్సై మధురామ చంద్రుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె పట్టణం, బర్మా వీధిలో కాపురం ఉంటున్న బలరామయ్య(80) వేంపల్లి చెన్నకేశవ స్వామి గుడి ఆవరణలో తన సొంత ఖర్చులతో ఉచితంగా కల్యాణ మండపం నిర్మాణం చేయిస్తున్నాడు. ఈ క్రమంలో కమ్మి కొనుగోలు చేయడానికి నీరుగట్టువారిపల్లి సమీపంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న ఐరన్ అండ్ స్టీల్ దుకాణానికి వెళ్ళాడు. కమ్మి కొనుగోలు చేసి, ఆ కమ్మిని గుడి వద్దకు చేర్చమని చెప్పి బయల్దేరాడు. రోడ్డు దాటే క్రమంలో అటు నుంచి వేగంగా వచ్చిన లారీ బలరామయ్యను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతన్ని వెంటనే ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి పరిస్థితి విషమించడంతో తిరుపతికి రెఫర్ చేశారు. దీంతో బాధితున్ని బెంగుళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూ శాడు. బలరామయ్యకు కొడుకు, కుమార్తె ఉండగా, కొడుకు ఇటీవల కరోనాలో మృతి చెందాడని కుమార్తె బెంగుళూరులో ఉన్నట్లు తెలిపారు. ఘటన సమాచారం అందుకున్న మృతుని కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా రోడ్డు ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ ను స్థానికులు పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రమే లక్ష్యంగా కలెక్టర్లతో, ఎస్పీలతో సమీక్ష

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి
- గంజాయి, డ్రగ్స్ లేని జిల్లాగా చేయుటలో అధికారులు సమన్వయంతో పని చేయాలి
- కలెక్టర్,ఎస్పీ



తిరుపతిటౌన్, జూలై 4, మనం న్యూస్: గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేసి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రం గా చేయుటలో కంకణ బద్ధులై పనిచేయాలని అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తదితర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సెబ్ అధికారులతో వర్చువల్ సమీక్ష నిర్వహించి గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరాదారుల మూల స్థానాలను గుర్తించి, ట్రాన్స్‌పోర్టర్లను, పెడ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు చేపట్టాల్సిన రిహాబి లిటేషన్, డి- ఆడిక్షన్ కార్యాచరణపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు తదితర అధికారులతో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించి గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరాదారుల మూల స్థానాలను గుర్తించి, ట్రాన్స్పోర్టర్లను, పెడ్లర్ల పై కఠిన చర్యలు తీసుకో వాలని, బాధితులకు చేపట్టాల్సిన రిహాబిలిటేషన్, డి-ఆడిక్షన్ సెంటర్ల ఏర్పాటుపై సమీక్షించి పలు సూచనలు చేశారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు పూర్తిగా రూపు మాపేందుకు, వివిధ వర్గాలకు ఈ అంశంపై అవగాహన కల్పించి, వాటి నివారణకు, నిరోధానికి, డ్రగ్స్ డి- అడిక్షన్, బాధితులకు రిహబిలిటేషన్ కల్పించేందుకు చేపట్టవలసిన అన్ని రకాల చర్యలు వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టడానికి ప్రణాళిక బద్ధంగా పని చేయాల్సి ఉంటుం దని, తొందరలోనే ఎన్ కార్డ్ (ఎన్‌సిఓఆర్‌డి నార్కో కోఆర్డినే షన్ సెంటర్ మెకానిజం) సమా వేశం నిర్వహణ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెబ్ అధికారులు పాల్గొన్నారు.

### ఊలపాడు, కమ్మవారిపల్లిలో

# జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన




రామసముద్రం, జూలై 4, మనం న్యూస్: మండలంలోని ఊలపాడు మరియు కమ్మవారి పల్లి లో జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన సచివాలయా పరిధిలో రెండవ రోజు మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి రాయచోటి జిల్లా నుంచి హాజరయ్యారు.రెండు బృందాలుగా ఏర్పడి సమస్యలను పరిష్కరించారు. తొలత ఊలపాడు సచివాలయ పరిధిలో సర్పంచ్ రెడ్డమ్మ ఎంపీపీ కుసుమకుమారి అధ్యక్షతన సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజలకు పలు అంశాల పైన ఉచితంగా సర్టిఫికెట్లు అందించారు.అనంతరం కమ్మవారి పల్లి సచివాలయ పరిధిలో వైస్ ఎంపీపీ గంగాధర నాయుడు,సర్పంచ్ వెంకటరమణ, ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో వివిధ కారణాలతో టెక్నికల్ ప్రాబ్లం తో లబ్ధి పొందని వారుకు తక్షణ మార్గాలను చూపించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 11 రకముల్లైన దిగువ తెలిపిన సర్వీసులు పూర్తిగా ఉచితంగా మంజూరు చేయబడును. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా 11 రకాల సేవలు సచివాలయం ద్వారా అందించనున్నారు. ఆమె మాట్లాడుతూ ఈ క్యాంపులో 11 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వాటికి అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి చేకూరుస్తామని తెలిపారు. ఈ సేవలు జగనన్న సురక్ష క్యాంపెయిన్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, గంగాధర్ నాయుడు,మండల సచివాలయ కన్వీనర్ నంద కిషోర్ రెడ్డి, సర్పంచ్ చరణ్,సర్పంచ్ నవిత,ఎంపీటీసీ మమత, యువ నాయుకులు, రవి ఎంపీటీసీ, నారాయణ,ఉప సర్పంచ్ రమేష్, స్పెషల్ తహసీల్దార్ దైవరాజన్, ఎంపిడిఓ నారాయణస్వామి,డీటీ శ్రీ నివాసులు, ఇంచార్జ్ ఈవో ఆర్ డి షబ్బీన, సీసీ లక్ష్మి కుమారి,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,రెడ్డి వీరేగౌడ్,రమేష్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు,గ్రామ వాలంటీర్లు,గృహ సారదలు, ప్రజా ప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు

- ఆయన ఆశయ సాధనకు ప్రతి కృషి చేయాలి
- సీతారామరాజు జయంతిలో వక్తల పిలుపు



మదనపల్లి క్రైమ్, జులై 4, మనం న్యూస్: విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు మనకు స్ఫూర్తి అని. ఆయన ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిలో బిజెపి నాయకులు నరేంద్ర, వేంపల్లి వసంత నాయుడు, భాను ప్రకాష్ నాయుడు, హరీష్ లు పిలుపు నిచ్చారు. మంగళవారం మదనపల్లిలో సీతారామరాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి అస్తమించని సూర్యుడు, బ్రిటీష్ సామ్రాజ్యానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ముచ్చెమటలు పట్టించాడని తెలిపారు. గిరిజనులపై బ్రిటీషర్లు చేస్తున్న మరణకాండ, మానబంగాలు, దోపిడీ, అన్యాయాలు అరికట్టేవిధంగా ఆయన అడుగులు వేసి పోరాటం సాగించారన్నారు. గిరిజనుల్లో చైతన్యం, స్ఫూర్తిని నింపుతూ బ్రిటీషర్లపై అదును దొరికి నప్పుడల్లా గెరిల్లా యుద్ధాలు చేస్తూ ముచ్చమటలు పట్టించినట్లు వివరించారు.. తనకంటూ సైన్యం ఏర్పాటు చేసుకొని యుద్ధ విద్యలునేర్పాడని తిరుగుబాటుకు నాయకత్వం వహించి బ్రిటీష్ సైన్యం పై అనేక మార్లు దాడులు చేస్తూ దేశ స్వతంత్రం కోసం పోరాటం సాగించాడని కొనియాడారు. ఈ వీరుడి వరుస దాడులతో బ్రిటీషర్లు ఉక్కిరి బిక్కిరి అయ్యారని తెలిపారు. చివరకు 1924లో సీతారామరాజును తెల్ల కుక్కలు కాల్చి చంపారని 27 ఏళ్ల వయసులోనే అల్లూరి సీతారామ రాజు అమరుడు అయ్యాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా కార్యక్రమంలో ఉచితంగా 277 ధ్రువపత్రాలు పంపిణీ



రామకుప్పం, జూలై 4, మనం న్యూస్ : రామకుప్పం మండలంలోని రామకుప్పం-2 సచివాలయం లో మంగళవారం జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలకు సంబందించి అవసరమైన లబ్ధిదార్లకు ఉచితంగా ధ్రువపత్రాలు అందించడం జరిగిందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి చిన్నారెడ్డి మండల ప్రత్యేక అధికార్లు ఎం.పి. డి. ఓ రాధాకృష్ణ తహసీల్దారు మురళి తెలియజేశారు ఈ కార్యక్రమం లో కుల ధృవీకరణ పత్రాలు 128, ఆదాయ ధ్రువీక రణ పత్రాలు129, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు 01, బియ్యం కార్డులు 10, మరియు ఆధార్ మొబైల్ నెంబర్ లింక్ 09 మొదలైన సేవల ధృవపత్రాలు మొత్తంగా 277 మంది లబ్దిదార్లకు ఉచితంగా అందించడమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి చిన్నారెడ్డి, మండల స్థాయి ప్రత్యేక అధికారి పురుషోత్తం మండల ఎంపీపీ సుబ్రమణ్యం స్థానిక సర్పంచ్ మురళీ కృష్ణ , మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపిడిఓ రాధాకృష్ణ తహసీల్దార్ మురళీ వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన రెస్కో చైర్మన్ సెంథిల్



కుప్పం, జూలై 4, మనం న్యూస్ : అమూల్ డెయిరీ శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలసినకుప్పం రెస్కో చైర్మన్ సెంధిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

- ఐఎఫ్ఎస్ రాంయకర్ భువనేశ్వర్



మదనపల్లి, జూలై 4, మనం న్యూస్: చిన్నప్పటి నుంచి ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఐఎఫ్ఎస్ జాతీయ స్థాయి 31వ ర్యాంకర్, రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించిన నారా భువనేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక విజయ భారతి పాఠశాలలో భాజాపా సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ప్రముఖ వైద్యుడు డాక్టర్ అజంతుల్లాఖాన్,పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సేతు ఐఎఫ్ఎస్ సాధించిన భువనేశ్వర్ను సన్మానించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ తాను ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదివి శ్రీహరి కోట రీసెర్చ్ సెంటర్లో కొన్ని రోజులు పనిచేశానన్నారు. అయితే సివిల్ సర్వెంట్గా పని చేయాలన్న తన లక్ష్యాన్ని సాధించుకునేందుకు ఎంత గానో కష్టపడ్డానన్నారు. బంధువులు, స్నేహితుల నుంచి కూడా ఉన్న ఉద్యోగాన్ని వదిలి ఎందుకు సివిల్స్ రాశావని వత్తిళ్లు వచ్చాయని అయితే వాటిని అధిగమించి ఐఎఫ్ఎస్‌సాధించానన్నారు. మనకోసం, మన తల్లిదండ్రుల కోసం అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని సూచించారు. బాజాపా నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది దేశ సేవ చేస్తున్నారన్నారు. అందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న వారిలో సివిల్ సర్వెంట్లు ప్రథమ స్థానంలో ఉన్నారు. అలాంటి స్థానాన్ని పొందాలంటే ఎంతో కష్టంతో కూడుకున్నదని అలాంటి ఉద్యోగం సాధించిన భువనేశ్వర్ను అందరూఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మడకశిర రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా వాల్మీకి పుట్టకామప్ప



మడకశిర, జులై 04, మనం న్యూస్ : మడకశిర రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా కోర్టు మాజీ ఉద్యోగి వాల్మీకి పుట్టకామప్పను ఆ సంస్థ ఎంపిక చేసింది దింతో పాటు మడకశిర రోటరీ క్లబ్ వివిధ పదవులను కల్పిస్తూ 15 మందిని నియమించింది. మడకశిర రోటరీ క్లబ్ నూతన కమిటీ ఇదే నెల 5 న బుధవారం స్థానిక నోటరీ క్లబ్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా శ్రీ సత్యసాయి జిల్లా జోన్ అసిస్టెంట్ గవర్నర్ జి.తిమ్మారెడ్డి,తదితరులు పాల్గొననున్నారు.కావున నూతన కమిటీ ప్రమాణస్వీకరోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వైసి గోవర్ధన్ రెడ్డి,వైఎస్ లోకేష్ రెడ్డిలు తెలిపారు.

## సంక్షేమమే జగన్ ఆశయం

- ఎమ్ఎల్సీ మహమ్మద్ ఇక్బల్



హిందూపురం, జూలై 4, మనం న్యూస్ : అర్హులకు న్యాయం జరగాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష అనీ, దానిని నెరవేర్చేందుకే జగనన్న సురక్ష అని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని శెట్టిపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ అందని వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. 11 రకాల ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జులై చివరివరకు ఈ కార్యక్రమం జరుగుతుందనీ, ఇంకా ఎవ్వరైనా అర్హులు ఉంటే సచివాలయంలో అప్లికేషన్ పెట్టుకోవచ్చనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి .ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి. మంజునాథ రెడ్డి. సుధాకర్. సర్పంచ్‌లు చామంతి. తిరుమలేశ్ గౌడ్ .మురళి. తహశీల్దార్ నాగరాజ్. ఇంఛార్జి ఎంపిడిఓ రామ్ కుమార్. ఇరిగేషన్ అధికారులు. గౌతమ్. ఇఓఆర్డి సుభాసినమ్మ. కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి. వైఎస్ఆర్సీపీ నాయకులు నాగరాజ్ యాదవ్. హరి .వెంకట శివ రెడ్డి. వేణుగోపాల్ రెడ్డి. ముని శంకర రెడ్డి .వాల్మీకి రామాంజి వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రొద్దం నూతన రెండో ఎంఈఓగా జయ భాస్కర్



రొద్దం, జులై 4, మనం న్యూస్ : రొద్దం మండలం నూతన రెండో ఎంఈఓగా జయభాస్కర్ బాధ్యతలను చేపట్టారు నూతిమడుగు హెడ్మాస్టర్‌గా పని చేస్తూ బదిలీపై రొద్దం రెండో ఎంఈఓగా బాధ్యతలను చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ప్రధానోపాధ్యాయులు రెండో ఎంఈఓ కి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీపీఎఫ్ నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం సిబ్బంది సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే తిప్పేస్వామి



మడకశిర, జులై 04, మనం న్యూస్ : ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మడకశిర నగరపంచాయతిలోని ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో సాయినగర్, మాలేరోప్పం సచివాలయాలు పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా న్యాయం జరగాలని అధికా రులకు,సిబ్బందికి, వాలంటీర్లకు సూచనలు, సలహాలు నిచ్చారు. పేదవాడికి మంచి చేయాలని ప్రతి నిత్యం ఆలోచన చేసే ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డినన్నారు.వైసిపి పాలనలో ఇప్పటికే అందరికి మేలు జరిగిందని,అయినను ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి మేలు చేయాలన్న తపనతో ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రత్యేక కార్యక్రం చేపట్టి ఇంటివద్దకే వెళ్లి అర్హులను గుర్తించి లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణ పత్రం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.నరసయ్య, తాసిల్దార్ ముర్షద్ వలి, మునిసిపల్ కమిషనర్ ప్రభాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ నరసమ్మ తనయుడు జయరాజ్ ,వైస్ చైర్మన్ రామచంద్రా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ విక్రమ్ (ఈశ్వర్), కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర,మేఘన రమేష్, అంజన్ యాదవ్ ,సిద్దప్ప, శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు పకదిన్, సైపుల్ల, సచివాలయ కన్వీనర్లు గోపి, అంజలి, రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

- "అల్లూరి" ఉద్యమ స్ఫూర్తి చిరస్మణీయం
- జిల్లా కలెక్టర్ యం.గౌతమి



అనంతపురం ,జులై 4, మనం న్యూస్ ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిరస్మర ణీయమని, మన దేశ స్వాతంత్రం కోసం ఆనాడు బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన తెలుగుజాతి ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజుయని జిల్లా కలెక్టర్ యం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు 126వ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ గాయత్రి దేవి, హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్నా దొర, పలువురు గిరిజన సంఘాల నాయకులు వివిధ కమిటీల ప్రతినిధులు, స్థానిక నవోదయ కాలనీలోని గురుకుల పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అల్లూరి దేశభక్తి ధైర్య సాహసాలు, త్యాగ నిరతి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. అంతేగాక తెలుగుజాతి చరిత్రలో అల్లూరి సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం అపూర్వ ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందల సంవత్సరాలు గడిచినప్పటికీ అల్లూరి లాంటి మహనీయున్ని స్మరించు కుంటున్నామంటే దేశ సేవ కొరకు ఆయన చేసిన త్యాగాలే నిదర్శనం అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజుయని అన్నారు. నేడు ఆ మహానుభావుని జయంతిలో పాల్గొనడం మన అందరి అదష్టంగా భావిస్తున్నానన్నారు. మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరవరాదన్నారు. అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు పాండ్రగిలో వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించారన్నారు. వివిధ కారణాలతో కుటుంబ ఆర్థిక పరిస్థితుల ప్రభావం వలన అల్లూరి కుటుంబం ఆనాడు అష్ట కష్టాలు పడిందన్నారు. అల్లూరి సీతారామరాజు నివసిస్తున్న చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల జీవన విధానాన్ని అల్లూరి గమనిస్తూ మన్యం ప్రజలలో చైతన్యము తెచ్చారన్నారు. అలాగే వారి కష్టాలను కడ తేర్చడానికి తెల్ల దొరల దోపిడిని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచారన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి అల్లూరి సీతారామరాజు ఎంతో కషి చేశారని ఆమె కొనియాడారు.

ప్రస్తుతం ప్రభుత్వం వెనుకబడిన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ తదితర వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్నదని అన్నారు. విద్య ,వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ అనేక సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఒక లక్ష్యంతో ముందు కెళ్లాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కషి చేయాలని ఆమె సూచించారు. బడి ఈడు పిల్లలందరూ 100శాతం బడిలోనే ఉండాలని ఏదైనా కారణం చేత హాస్టళ్లలో అడ్మిషన్ల అవకాశం లేకపోతే ఎలాంటి నిరుత్సాహం చెందకూడదన్నారు. విద్యార్థులు తమకు అనుకూలంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలో చేరి మంచి విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.విద్య వల్లనే ఉన్నత స్థాయి అభివద్ధి లభిస్తుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలని ఆమె సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం పాఠశాలలు, వసతి గహాలను అన్ని విధాలా అభివద్ధి చేస్తోందన్నారు. అలాగే అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక ,జగనన్న వసతి, విద్యా దీవెన ,రిజర్వేషన్ల సౌకర్యం తదితర వాటిని ప్రభుత్వం కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నేతత్వంలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు విద్యను అభ్యసించాలని కోరారు.జిల్లాలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గణాంకల ద్వారా తెలియవస్తున్నాయని దీన్ని నియంత్రించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఇప్పటినుండే క్రమశిక్షణ, సేవా గుణాన్ని అలవర్చుకొని బాధ్యతగా మంచి భవిష్యత్తును పొందే విధంగా కష్టపడి, ఇష్టపడి చదివి సత్ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు శివశంకర్, ఉమాదేవి, చిరంజీవి పోలా వీర, విద్యార్థినీలు సంగీత ,నందిని,తదితరులు పాల్గొని అల్లూరి సీతారామరాజు యొక్క జీవిత విశేషాలు గురించి వివరించారు.

# రాష్ట్రానికి మళ్ళీ జగనే సీఎం

- జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఉరవకొండ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి



వజ్రకరూరు/ఉరవకొండ, జులై 04, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా బరితెగించి దుష్ప్రచారం చేస్తున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. వీరెన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా రాష్ట్రానికి మరోసారి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. మంగళవారం వజ్రకరూరు మండల కేంద్రంలో సర్పంచి మోనాలిస అధ్యక్షతన జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ దేవిబాయి, వైస్ ఎంపీపీలు సుశీలరాణి, సుంకమ్మ, ఎంపీడీవో విజయ లలిత, తహసిల్దార్ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అర్హులైన లబ్ధిదారులకు వారు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు, పౌర సేవలు సంతప్తి స్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని అధికార యంత్రాంగం గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలను నేరుగా ఇంటివద్దకే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది వచ్చి ఇవ్వడం పారదర్శక పరిపాలనకు నిదర్శనమన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంతో ఏళ్ల నాటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు.ఇంత మంచి సుపరిపాలన జగన్ అందిస్తుంటే ఈ మంచిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు, ఎల్లోమిడియా బరి తెగించి దుష్ప్రచారానికి పుణుకున్నా యని విమర్శించారు. పచ్చ మీడియా, ప్రతిపక్షాలు ఎంత దుష్ప్రచారం చేసినా.. మళ్ళీ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన చెప్పారు. ఇదే విషయాన్ని ఇటీవలే ప్రముఖ జాతీయ మీడియా టైమ్స్ నౌ విడుదల సర్వేలో స్పష్టం చేసిందన్నారు.ఈ నెల 8న దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్నట్లు ఇక్కడ జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నా రన్నారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ శ్రేణులు తప్పక హాజరు ఆయన కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకట రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ రాచన గౌడ్, వెంకటాంపల్లి సర్పంచ్ కమలమ్మ, ఎంపిటిసిలు ఫిరోజ్ బాను, నాగలక్ష్మి, మైనారిటీ నాయకులు ఖాజా పీరా,ఉస్మాన్, నల్లబోతుల రాజు, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు రాకెట్ల బాబు, అమర్నాథ్, కార్యదర్శి శ్రీధర్ రావు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాబిస్‌పై అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ యం.గౌతమి



అనంతపురం, జూలై 04, మనం న్యూస్ ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా రాబిస్‌పై ప్రజలలో విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం. గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జోనోసిస్ కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఎంహెచ్ఓ డా. యుగంధర్, పశు సంవర్ధక శాఖ జె.డి.డా.సుబ్రహ్మణ్యం, మెడికల్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.శ్రీదేవి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. రామచంద్ర, జిల్లా సర్వేలన్స్ అధికారి డా.సుజాత, డా. శ్రీనివాసులు, జిల్లా వ్యాధి నిఘా అధికారి వేణుగోపాల్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాబీస్ నివారించుట, కుక్కలకు వ్యాక్సినేషన్, కుక్కల సంతతి తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా మునిసిపల్, పశు సంవర్ధకం, వైద్య ఆరోగ్య, అటవీ శాఖ, జిల్లా డ్రగ్స్ అధికారులు ప్రధాన భూమికను పోషించాలని ఆమె సూచించారు. రేబిస్ వ్యాక్సిలేషన్ కొరకు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ తదితర మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.2030 సం''న కు సంబంధించి రాబిస్ నిర్మూలన కొరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. ముఖ్యంగా రాబిస్ ప్రాణాంతకం కానీ నివారించదగినదని వైద్య నిపుణుల ద్వారా తెలియ వస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇది అనేక దేశాలలో వ్యాక్సిన్ నివారించగల వైరల్ వ్యాధి, మానవ రాబిస్ మరణాలకు కుక్కలు ప్రధాన మూల కారణమన్నారు. అందువల్ల దీనిని జిల్లాలో పూర్తిగా నిర్మూలించేందుకు కషి చేయాలన్నారు. చారిత్రాత్మకంగా,వన్య ప్రాణుల రాబిస్ నియంత్రణ అనేది కచ్చితంగా ఒక నిర్మూలన ఆపరేషన్‌గా పరిగణించుకొని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు ''వన్ హెల్త్ '' కార్యక్రమంలో భాగంగా వ్యూహాత్మక నియంత్రణ చర్యలు చేపట్టేందుకు మునిసిపల్, పశుసంవర్ధక శాఖ,అటవీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంగా పని చేయాలని ఆమె ఆదేశించారు.

# టిడిపి బలోపేతానికి అందరితో కలసి పని చేసేందుకు సిద్ధం

- చంద్రబాబును సిఎం చేసుకోవడమే ప్రధాన ధ్యేయం
- మాజీ ఎమ్మెల్యే ఇంచార్జి ఈరన్న



మడకశిర, జులై 04, మనం న్యూస్ : మడకశిర నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతనికి,అభివద్ధికి అందరితో కలసి పని చేసేందుకు తాను సిద్ధమని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జి మద్దనకుంట ఈరన్న తేల్చి చెప్పారు.మంగళవారం అమరాపురం తన నివాసంలో విలేకరులతో అయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు.పార్టీ కష్టకాలం నుంచి టిడిపి అభివద్ధికి తానుపడ్డ అనుభవించిన కష్టాలను ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదన్నన్నారు.కాంగ్రెస్ పార్టీ హవాలో తాను ఎమ్మెల్యే గా పోటీచేసి ఘోర పరాభవం చెవిచుసినప్పటికి ఆత్మ స్థైర్యం కోల్పోకుండా తాను టిడిపిని నమ్ముకున్న నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు అండగా నిలబడి పార్టీ అధిష్టానం తమకు అప్పగించిన ప్రతి కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ మడకశిర టిడిపి క్యాడర్ ను కాపాడుకుంటూ వచ్చిన విషయం తెల్సిందేనన్నారు.ఎన్ని కష్టనిష్టురాలు ఎదురైనను ధైర్యం కోల్పోకుండా పార్టీ శ్రేణులతో మమేకమై పసుపు సైన్యం అధైర్య పడకుండా 2014లో టిడిపి బద్ధశత్రువులను కూడా టీడీపీలోకి ఆహ్వానించి పార్టీని మరింత బలోపేతం చేసిన చరిత్ర తమదేనాన్నారు. తిరిగి 2019 ఎన్నికల్లో కూడా ఓటమి పాలైనప్పటికి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి నుంచి బాగా లబ్ధిపొందిన కొందరు పార్టీ కార్యక్రమాలలో పాలుపంచుకోకుండా దూరంగా ఉన్నప్పటికి భయపడకుండా ఉన్న పార్టీ శ్రేణులతోనే కలసి పార్టీ అధిష్టానం ఆదేశాలమేరకు బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా వైసిపి ప్రభుత్వం పాల్పడుతున్న ప్రజా వ్యతిరేకత పాలనపై ఆందోళనలు, బైటాయింపులు, ర్యాలీలు, రస్తారోకలు, ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి, తదితర ఎన్నో కార్యక్రమాలను పార్టీ శ్రేణులతో కలసి విజయవంతం చేసిన విషయం తెల్సిందేనన్నారు. ఏదిఏమైనను 2024 ఎన్నికల్లో మడకశిరలో టిడిపి జండా ఎగురవేసేందుకు టిడిపి శ్రేణులు ప్రతిఒక్కరితో కలసి పార్టీ బలోపేతనికి తన వంతు బాధ్యతగా పాటుపడుతానని మాజీ ఎమ్మెల్యే ఈరన్న స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగా శ్రీ సత్యసాయి జిల్లా కన్వీనర్ బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయ, రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఉగ్రనరసింహ,రాష్ట బిసి సాధికారత వక్కలిగా డైరెక్టర్ పుల్లీకుంట జయరామప్ప,ఎస్సీ సెల్ నాయకులు కెంచప్ప, ప్రకాష్, ఈశ్వరప్ప, గోవిందరాయ, మంజునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## అద్భుత ఘట్టం ఆవిష్కృతం



చిత్తూరు, జూలై 4, మనం న్యూస్: జిల్లాలో అమూల్ డెయిరీ, 300 పడకల సిఎంసి ఆసుపత్రిల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి తొలుత చిత్తూరు విజయా డెయిరీ చేరుకొని భూమిపూజ, శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఉనికిని చాటి చెప్పే ఒక అద్భుతమైన ఘట్టం ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కృతమైందని, అమూల్ డెయిరీ లాంటి పరిశ్రమల స్థాపనతో కొన్ని దశాబ్దాల పాటు కొన్ని లక్షల మందికి జీవనోపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి మార్గం సుగమం చేసారని, దశాబ్దాల కల నెరవేరిందని, ఈ మహత్తర కార్యక్ర మంలో పాలుపంచుకుంటున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన 6 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి మానసపుత్రిక అమ్మఒడి కార్యక్రమాన్ని 09 జనవరి 2020న చిత్తూరు పట్టణంలో అట్టహాసంగా ప్రారంభించుకోవడం చిత్తూరు ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తునానన్నారు. దేశంలో పాల ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమల్లో పేరొందిన అమూల్ డెయిరీకి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేసుకోవడం మన అదృష్టం అని, గత 20 సంవత్సరాలుగా మూసి ఉంచిన చిత్తూరు విజయా డెయిరీని అమూల్ సంస్థ ద్వారా పునఃప్రారంభించుకోవడం జరుగుతున్నది. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి కార్మికులకు రావలసిన రూ.32 కోట్ల బకాయిలను ఇప్పటికే చెల్లించడం జరిగిందని, గతంలో విజయ డెయిరీలో పని చేసిన సిబ్బందికి రావలసిన రూ.11 కోట్ల బకాయిలను కూడా విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అమూల్ సంస్థ ఎండి జైన్ మెహతా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గుజరాత్ రాష్ట్రం కాక 16 రాష్ట్రాలలో అమూల్ డెయిరీ సంస్థలు స్థాపించబడినదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమూల్ డెయిరీ స్థాపనకు గొప్ప సహకారం అందినదని అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఒక సంవత్సరానికి 36 లక్షల పాడి రైతుల ద్వారా దాదాపు 10 బిలియన్ లీటర్‌ల పాల సేకరణ చేసి, రూ.7200 కోట్ల టర్న్ ఓవర్ సాధించడం ద్వారా అమూల్ సంస్థ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి, జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సీదిరి అప్పలరాజు లు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్ కె రోజా, రాజంపేట ఎంపి మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ పి.వెంకటమిథున్ రెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎంఎల్సీలు భరత్, నగర మేయర్ అముద, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జిల్లా ఎస్పి వై.రిశాంత్ రెడ్డి, చిత్తూరు, పూతలపట్టు, చంద్రగిరి, తంబళ్లపల్లి, మదనపల్లె ఎంఎల్ఏలు ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎస్.బాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, నవాజ్ బాషా, ఏపిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, జేసి పి. శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, పలమనేరు కుప్పం మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ఈడిగ కార్పొరేషన్ చైర్మన్ శాంతి, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులను
# ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి





- సచివాలయ పరిధిలోని ప్రాధాన్యత కేంద్రాలు ప్రజలకు మెరుగైన సేవలందించాలి
- ఐ.టి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్

నంద్యాల ప్రతినిధి, జులై 04, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్షా క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఐ.టి సెక్రటరీ, జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో జగనన్న సురక్షా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో కలిసి పాల్గొన్నారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐ. టి సెక్రటరీ, జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ మాట్లా డుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ఇంటిం టికి వెళ్లి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింద న్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ క్యాంపులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. నంద్యాల నియోజక వర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చక్కగా అమలు పరుస్తున్నా రన్నారు. జగనన్నకు చెబుదాం 1902 కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదు లపై ప్రజల సంతప్తి స్థాయి గతంలో కంటే పెరిగిందన్నారు. ఇంకా మెరుగైన రీతిలో పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దష్టి సారించి నట్లు ఆయన తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి అవసరమైన ధవీకరణ పత్రాల సేకరణ జిల్లాలో 98 శాతం పూర్తయిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఆదాయ ధవీకరణ పత్రాలు, కుల ధవీకరణ పత్రాలు, కౌలు కార్డులు, కుటుంబ సభ్యుల సర్టిఫికేట్లను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా పంపిణీ చేసిన కు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలి - జేకేసి స్పెషల్ ఆఫీసర్ సచివాలయ సిబ్బంది క్రమం తప్పకుండా విధుల కు హాజరై ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఐ.టి సెక్రటరీ, జగనన్నకు చెబుదాం స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ ఆదేశించారు. మంగళవారం గోస్పాడు మండలం నెహ్రూనగర్ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ కేంద్రా లను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత గ్రామ సచివాలయాన్ని సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేస్తూ సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ అవసరమైన విత్తనాలు, ఎరువులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.రైతుల కోసం ఏర్పాటుచేసిన కియోస్కో యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని ఆరోగ్య సిబ్బందిని ఆయన ఆదేశించారు.

## దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- భారత న్యాయవాదుల సంఘం డిమాండ్



డోన్, జూలై 04, (మనం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు డోన్ పట్టణంలో కోర్టు విధులను బహిష్కరించి, స్థానిక కోర్టు ఆవరణము నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి, గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని, న్యాయవాదుల దగ్గరకు సమస్యల మీద వచ్చిన సందర్భాలలో సలహాలు సూచనలను న్యాయవాదులు ఇస్తున్నారని కక్షతో న్యాయవాదుల పైన నిత్యం దాడులు చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు, దీనికి నిదర్శనమే సీనియర్ న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు పై జరిగిన దాడి అని చెప్పవచ్చని అన్నారు. వెంటనే దేశ వ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా భారత న్యాయ వాదుల సంఘం (ఐఎఎల్) రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు మాటాడుతూ 35 సంవత్సరాలు నిండిన ప్రతి న్యాయవాదులు కూడా వెల్ఫేర్ ఫండ్ కు అవకాశం కల్పించి వారిని ఆదుకో వాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి జూనియర్ న్యాయ వాదులకు లా నేస్తం పథకాన్ని ప్రతినెల కచ్చితంగా అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్నటువంటి న్యాయవాదుల డెత్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, మతి చెందిన న్యాయ వాదులకు 8 లక్షల నుండి 10 లక్షలు వరకు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని, రాష్ట్రంలో న్యాయవాదుల నిధికి 100 కోట్లు కేటాయించి న్యాయవాదుల కుటుంబాలను ఆదు కోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డోన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి శేషశైనారావు, భారత న్యాయ వాదుల సంఘం ఐఎఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు డోన్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి.శివరామకష్ణ, బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, బి.బాల రంగడు కోశాధికారి మంగమూరి శ్రీనివాసులు, సీనియర్ న్యాయ వాదులు ఎస్ టి అరుణ్ టీ.ఈ. వేణుగోపాల్ గౌడ్ కానాల మహేష్ మాధవ కష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులకు అపూర్వ స్పందన



ఎమ్మిగనూరు, జూలై 04, (మనం న్యూస్) : పట్టణంలోని 4వ, 6వ వార్డు సంబంధించిన సచివాలయం 21018002 ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, లబ్ధిదారులు సర్టిఫికెట్లు అందుజేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమంలో మొదటి రోజున రాష్ట్ర వ్యాప్తంగా 91 నియోజకవర్గాల్లో 1,304 శిబిరాలను నిర్వహిస్తోంది. పౌరులు తమ సమీపంలోని జి ఎస్ డబ్ల్యూ ఎస్ క్యాంపులో డాక్యుమెంట్ సర్టిఫికేట్ జారీ మరియు అప్‌డేట్‌తో సహా ప్రభుత్వ సేవలను అక్కడికక్కడే సౌకర్యవంతంగా సేవా రుసుము చెల్లించే అవసరం లేకుండా పొందవచ్చు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన క్యాంపులో ప్రజలు పాల్గొని ప్రభుత్వ సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు ఇన్ చార్జ్‌లు వివిధ శాఖ అధికారులు లబ్ధిదారులు సచివాలయం సిబ్బంది వాలెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం వెంటనే చెల్లించాలి

- సీఐటియు డిమాండ్



డోన్, జూలై 04, (మనం న్యూస్): పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం వెంటనే చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోలవరం నిర్వాసితుల పోరు కేక మహా పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తూ మంగళవారం డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నుండి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 15 రోజులుగా 400 కిలోమీటర్లు వందలాది మంది ప్రజలతో ఈ యొక్క మహా పాదయాత్ర జరుగుతున్నది అన్నారు.రాష్ట్ర విభజన సందర్భంగా జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సాగునీరు, త్రాగునీరు,విద్యుత్తు ఉత్పత్తితో ఐదు కోట్ల మంది ప్రజలకు జీవనాడిగా పిలువబడుతున్న పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం తక్షణమే పునరావాసం,పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.మోడీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచినా ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కుమ్మక్కై పోలవరం ప్రాజెక్టును రెండు దశలుగా విభజించి మొదటి దశ 41.5 మీటర్ల దగ్గర 20 గ్రామాలు మునిగిపోతాయని, 20 వేల మందిని మాత్రమే నిర్వాసితులుగా తేల్చారన్నారు. నిజానికి ఇవి కాకి లెక్కలని గత వరదలలో 40 మీటర్లు కూడా నీరు చేరకముందే 193 గ్రామాలు మునిగిపోయాయని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే మరో 36 గ్రామాలను నీటి మునక గ్రామాలుగా చేర్చారని, అయితే ప్రాజెక్టును కుదించకుండా నిర్మిస్తే 222 పంచాయితీలు, 373 గ్రామాలు, 1,06,000 కుటుంబాలు నీటిలో మునిగిపోతాయన్నారు. ఇంత భారీ ఎత్తున గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సర్వనాశనం అయిపోతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తూ, ఒకరిపై ఒకరు నిందలు మోపుకుంటూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. కాబట్టి తక్షణమే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం,పరిహారం పూర్తిగా అమలు చేసే వరకు గ్రామాలను ఖాళీ చేయించరాదని, 1986, 2022 ఒరదల్లో మునిగిన గ్రామాలన్నింటిని మొదటి దశ పునరావసంలో కలపాలని, అదే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి లెక్కలతో సంబంధం లేకుండా 11 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, గోదావరి వరదల నుండి రక్షించడానికి ప్రభుత్వాలు ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని,గ్రామాలు ఖాళీ చేయించే నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని యెడల పోలవరం నిర్వాసితులు చేసే పోరాటాలకు కార్మిక వర్గం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు నాగన్న, పుల్లయ్య, అల్లిపిర, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మద్దయ్య, మహేష్ రాంబాబు, లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ఫిర్యాదులను
# సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా పరిష్కరించండి



- సమస్యల పరిష్కారం కోసం అధికారులు బాధ్యతతో వ్యవహరించి మెరుగైన సర్వీసులు అందించండి

నంద్యాల ప్రతినిధి, జులై 04. మనం న్యూస్ : అర్జీదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఎలాంటి సంతప్తి పొందుతాడో అదే రీతిలో జగనన్న చెబుదాం కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులను కూడ అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో పారదర్శకంగా, నాణ్యతతో పరిష్కరించాలని ఐ. టి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షా కార్యక్ర మాలపై జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ.టి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో న్యాయబద్ధంగా నిబంధనల మేరకు అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులను సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ, మండల స్థాయి సిబ్బంది పనితీరు మెరుగు పరిచి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1902కి వచ్చే ఫిర్యాదుల విషయంలో ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపిస్తోందన్నారు. ఎలా చేస్తే సమస్యలు పరిష్కారమై అర్జీదారులు సంతప్తి చెందుతారో ఆ తరహాలో పనులు పారదర్శకంగా నిర్వహించేందుకు కషి చేయాలని ఆయన ఆదేశించారు. మండలంలోని ఏ ఏ గ్రామాల నుండి ఏ ఏ అంశాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయో అన్వేషించుకుని ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇచ్చి క్లోజ్ గా మానిటరింగ్ చేస్తూ అర్జీదారులు సంతప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలన్నారు. సాధ్యం కాని సమస్యలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ ఇచ్చి వాస్తవ విషయాలను అర్జీదారులకు వివరించి సంతప్తి పరచాలన్నారు.భూ సమస్యలు, త్రాగు నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించి పరిష్కరించిన వాటిలో అసంతప్తి ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందనిదని ఇందుకు గల కారణాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకొని తగు సూచనలు జారీ చేశారు. వితిన్ ఎస్ఎల్ఏ లో క్లోజ్ చేయడం వల్ల అసంతప్తి శాతం పెరిగిందని సంబంధాలు స్పెషల్ ఆఫీసర్ కు నివేదించారు. ప్రతి సమస్యకు శాశ్వత, తాత్కాలిక పరిష్కారాలు ఉంటాయని, శాశ్వత పరిష్కారాలు ఆలస్యమయ్యే తరుణంలో తాత్కాలిక పరిష్కారం చూపి సంతప్తి స్థాయి పెంచాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ఆడిట్ టీమ్ గుండెకాయ లాంటిదని ఆడిట్ బందాలు చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓను ఆదేశించారు. చేయాలన్నారు. ఆత్మకూరు, బండి ఆత్మకూరు, నంది కొట్కూర్ మండలాల్లో అసంతప్తి శాతం అధికంగా ఉందని నెల వ్యవధిలో మెరుగు పరచాలని ఆత్మకూరు ఆర్డీవోను ఆదేశించారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రెవెన్యూ, వెల్ఫేర్ అధికారులు సమన్వయంతో విజయవంతంగా క్యాంపు లు నిర్వహించి ప్రజలకు మెరుగైన సర్వీసులు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడు తూ మే 9 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు జగనన్నకు చెబుదాం 3,781 ఫిర్యాదులు వచ్చాయని, 58 శాతం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా 42 శాతం ఫిర్యాదుల పరిష్కారం వివిధ దశల్లో వుందని, సంబంధిత సమాచారాన్ని శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జగనన్నకు చెబుదాం స్పందన టీం జిల్లాస్థాయి, డివిజన్, మండల స్థాయిలో అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డిలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వివేకానందుని కాంస్య విగ్రహావిష్కరణ



నంద్యాల ప్రతినిధి, జూలై 04, మనం న్యూస్ : నంద్యాల వివేకానంద సెంటర్ (కల్పనా సెంటర్) కూడలి నందు వివేకానందుని కాంస్య విగ్రహ ఆవిష్కరణ మెత్సవం ఎంతో వైభవోపేతంగా, దిగ్విజయంగా నంద్యాల పుర ప్రముఖుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మరియు అతిథిగా ఎమ్మెల్సీ సి.ఇషాక్ భాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి నాగ శ్రీధర్, పాంషావళి,10వ వార్డు వివేకానంద కూడలి కలిసిన వార్డు కౌన్సిలర్ మాజీద్, ప్రముఖ న్యాయవాది వెమర్ల రామచంద్ర రావు, డాక్టర్ జి. రామకష్ణారెడ్డి, డాక్టర్. గెలివి సహదేవుడు ,డాక్టర్. ఇంటి ఆదినారాయణ, రిటైర్డ్ జడ్జి శివప్రసాద్, ప్రధాన వాఖ్యాతగా వివేకానందుని స్ఫూర్తి వచనాలను పద్య మరియు గద్య రూపంలో వివరించడం జరిగినది. ఈ కార్యక్రమము ఇంత దిగ్విజయంగా జరగటానికి కారకులైన విగ్రహ దాత డాక్టర్. జి.రామకష్ణారెడ్డి కి గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పుర ప్రముఖులు వారి యొక్క దాతత్వాన్ని వేనోళ్ళ పొగిడి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ ఘనంగా సన్మానించడం జరిగింది. భారత జాతిని జాగత పరిచిన మహనీయుడు వివేకానందుడు తల్లి భువనేశ్వరి దేవి, తండ్రి విశ్వనాథ్ దత్త తెలివితేటలను పునికిపుచ్చుకొని 1863 జనవరి 12న జన్మించాడు. గురువుగారు చెప్పిన పాఠాన్ని ఒక్కసారి విని చెప్పేంత ఏక సంథాగ్రహి జిజ్ఞాసి. బాల్యంలోనే ధైర్యంతో వేగంగా దూసుకుపోతున్న గుర్రపు బండిని ఆపి ప్రాణాలకు తెగించి ఆ బండిలోకి ఎక్కి గుర్రపు కళ్లెంను చేజిక్కించుకొని, నైపుణ్యంతో ఆ గుర్రాన్ని శాంతపరచి ఆ బండిలోని మహిళను కాపాడిన సాహసి వివేకానందుడు. యుక్త వయసులో దేవుడిని చూడాలనే పట్టుదలతో రామకష్ణుల వారిని ఆశ్రయించి వారి ప్రియ శిష్యులుగా మారిపోయారు. ఆయన బోధనలతో స్వామీజీగా మారారు.1893 మే 31 లో షికాగో విశ్వమత సభల్లో తన వాక్చాతుర్యంతో యావత్ ప్రపంచాన్ని తన మాటలతో మంత్రముగ్ధుల్ని చేసిన గొప్ప వక్త భారత దేశ ఖ్యాతిని దిగంతాల వరకు వ్యాపింపచేసిన మహనీయుడు, లేవండి! మేల్కొనండి !గమ్యం చేరేవరకు విశ్రమించకండి! అంటూ యువతను జాగత పరచి ఆత్మవిశ్వాసం నింపిన ఆదర్శమూర్తి తన జీవితాంతం దేశ ఉన్నతికోసం ఆరాటపడి, తపించి పోరాడిన ధీరుడు. వివేకానందుడు 1902 జూలై 4న పరమపదించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మెత్సవ కేంద్ర సమితి విగ్రహ దాత డాక్టర్. జి .రామకష్ణారెడ్డి, అధ్యక్షులు గంగిశెట్టి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎం.జి.వి.రవీంద్రనాథ్, అడ్వకేట్ అమర్ నాథ్ ఆలువాల సత్యనారాయణ, డమాం శంకర్ ,పుల్లయ్య, చంద్రమోహన్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా అన్నదాన వితరణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## జగనన్న గోరు ముద్ద ప్రతి విద్యార్థి తినాలి



చిప్పగిరి, జూలై 04, (మనం న్యూస్) : పాఠశాలలో అందించే జగనన్న గోరుముద్దను ప్రతి విద్యార్థి తినేలా చర్యలు తీసుకోవాలని చిప్పగిరి ఎంఈఓ 2 బాలనాయుడు ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయ న సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే జగనన్న విద్యా దీవేన కిట్ల పంపిణీ, జగనన్న గోరు ముద్ద, మధ్యాహ్నం విద్యా ర్థులకు అందించే జగనన్న గోరుముద్దను ఆయన పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. జగనన్న గోరు ముద్దను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పౌష్టికాహార లోపం రాకుండా పిల్లలకి అందిస్తుందని. విద్యార్థులు అందరూ జగనన్న గోరు ముద్దను తినేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని కోరారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు వండిన భోజనాన్ని ఆయన రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని వంట నిర్వాహకులకు, ఆయాలకు సూచించారు. ఎంఈఓ 2 బాల నాయుడు వెంట పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం భీమ లింగప్ప, సి ఆర్ పి నెట్టకంటి వ్యాయామ ఉపాధ్యాయుడు భాష ఉన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ, జూలై 04, (మనం న్యూస్) : పత్తికొండ నియోజకవర్గ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పందికోన, తుగ్గలి మండలం లోని పగిడిరాయి గ్రామాల్లో నిర్వహించిన సదస్సులో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి మరింత భరోసా నిచ్చేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి, జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. పత్తికొండ మండలం లోని పందికోన తుగ్గలి మండలం లోని పగిడిరాయి గ్రామలలో నిర్వహించిన సదస్సులో పాల్గొని ధవపత్రాలు పంపిణీ చేశారు. ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా సచివాలయాల ద్వారా 11 రకాల సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మరణ, జనన, పొలం పట్టాదారు పాసు పుస్తకాలు, వివాహ దవీకరణ పత్రము, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, హౌస్ ఓల్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డులు కోసం అర్జీలు పెటుకున్న లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ, తుగ్గలి మండలాల అధికారులు, సచివాలయం సిబ్బంది పందికోన, పగిడిరాయి గ్రామాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ అందిస్తున్న పథకాల ద్వారా మరింత మందికి ఉపాధి ఏర్పాటు

• జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య





కర్నూలు సిటీ, జులై 04, మనం న్యూస్ : మత్స్య శాఖ అందిస్తున్న పథకాల ద్వారా మరింత మంది ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మత్స్యశాఖ జిల్లా స్థాయి (డీఎల్సి) కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య శాఖ వారు అందిస్తున్న పథకాల లబ్దిని అందరూ సద్వినియోగం చేసుకునేలా రైతు భరోసా కేంద్రాలలో కూడా సదరు శాఖ అందజేస్తున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఏర్పాటు చేయాలన్నారు. రుద్రవరం దగ్గర ఉన్న బోటింగ్ క్లబ్ లో కూడా చేపల ఉత్పత్తులను ఏర్పాటు చేయడంతో పాటు రాక్ గార్డెన్ నందు కూడా చేపల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ మత్స్య శాఖ అధికారి ఆదేశించారు. మత్స్య శాఖ అధికారి శ్యామల జాయింట్ కలెక్టర్ కు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను వివరిస్తూ భాగంగా 20 లక్షలు యూనిట్ కాస్ట్ కు ఇద్దరిని, 10 లక్షల యూనిట్ కు ఒకరిని, ఒక్క లక్ష యూనిట్ లకు 16 మందిని, త్రీవీలర్ వాహనానికి ఒక దరఖాస్తు, ఫోర్ వీలర్ వాహనానికి ఒక ధరఖాస్తులను వచ్చాయని వాటిని కమిటీ ఆమోదించవలసి వుందన్నారు. ఈ పథకాలకు రాయితీలు అందజేయడం జరుగుతుందని అందులో ఎస్సీ, ఎస్టీ మహిళల కేటగిరీ యూనిట్ కాస్ట్ నందు 60% సబ్సిడీతో ఇతరులకు 40% సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్, కమిటీ సభ్యులకు మత్స్య శాఖ అధికారి వివరించారు. అనంతరం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా వివిధ కాంపోనెంట్స్ వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు ఆమోదించారు. సమావేశంలో మత్స్య శాఖ అధికారి శ్యామల, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస కుమార్, డిఆర్డిఎ ఏపిడి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి, వివేకానంద వర్ధంతి



డోన్, జూలై 04, (మనం న్యూస్) : డోన్ పట్టణం నందలి పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన మహనీయులు అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా, స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మయ్య మాట్లాడుతూ యావత్ భారత దేశం గర్వించదగిన వ్యక్తిగా, ధైర్య సాహసాలు ప్రదర్శించిన మహనీయుడుగా, తుపాకీ గుండుకు ఎదురొడ్డి నిలిచి, గుండెల్లో తూటాలు పేల్చిన కూడా వందేమాతరం అంటూ నేలకొరిగిన అపార ధైర్యశాలి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆధ్యాత్మిక ప్రపంచంలో వినూత్న ఆలోచనలకు, సజనాత్మకత కు నాంది పలికి, అంతర్జాతీయ స్థాయిలో అమెరికా లోని చికాగో నుండి యావత్ ప్రపంచంనకు ఆయన ఇచ్చిన సందేశం అద్భుతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, రవిశేఖర్, వెంకట లక్ష్మి, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, లక్ష్మి కాంత రెడ్డి, విజయకుమార్, బాబు, ఆది నారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పర్యవేక్షణ కమిటీ ఇంచార్జిగా రాజశేఖర్



కుప్పం, జూలై 4, మనం న్యూస్ : కుప్పం మండలం కంగుంది పంచాయతీకి చెందిన రాజ శేఖర్ ను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుగారి ఆదేశాలు మేరకు 8 మంది సభ్యులతో ఓటరు జాభితాల పర్యవేక్షణ కమిటీ ఇంచార్జి నియ మించడం జరిగింది అందుకుగాను పార్టీ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడుకు మరియు రాష్ట్ర అధ్యకులు అచ్చెన్నాయుడు కు కంగుంది పంచాయతీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వ్యాధులను గుర్తించి, వాటి నిర్మూలనకు

# తగిన చర్యలు తీసుకోవాలి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు సిటీ, జులై 04, మనం న్యూస్: ఫ్యామిలీ డాక్టర్ గ్రామాలకు వెళ్లినప్పుడు తట్టు (మీజిల్స్), కందిన ఎరుపు రంగు పొక్కులు (రుబెల్లా) వ్యాధులను గుర్తించి, జిల్లాలో, వాటి నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో తట్టు (మీజిల్స్ ), రుబెల్లా నిర్మూలనపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలె క్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో తట్టు (మీజిల్స్), కందిన ఎరుపు రంగు పొక్కులు(రుబెల్లా) డిసెంబర్ 2023 నాటికి నిర్మూలించేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం చేశారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తట్టు (మీజిల్స్), కందిన ఎరుపు రంగు పొక్కులు (రుబెల్లా) 9 నెలల నుండి 12 నెలల లోపల ఉన్న పిల్లలకు 98 శాతం మొదటి వ్యాక్సిన్ ఇచ్చారని, 16 నెలల నుండి 24 నెలల లోపల ఉన్న పిల్లలకు 84 శాతం రెండవ వ్యాక్సిన్ ఇచ్చారని అయితే అర్బన్ ప్రాంతాల్లో మాత్రం పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు.. కేవలం ఈ అంశంలోనే కాకుండా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, ఏఎన్ఎం ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ అంశంలో కూడా అర్బన్ ప్రాంతా ల్లో తక్కువ పురోగతి ఉంటోందని కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు.. ప్రజలలో ర్యాలీల ద్వారా, ఎస్హెచ్జి గ్రూపుల ద్వారా అవగాహన కల్పించి వ్యాక్సినేషన్ లో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకో వాలని డిఎమ్ హెచ్‌ఓని అదేశించారు. జ్వరం, రాష్‌కు సంబంధించి కర్నూలు జిల్లాలో ఇప్పటి వరకు 62 కేసులు రాగా, ఇందులో 19 కేసులు పాజిటివ్ తట్టు (మీజిల్స్)గా నమోదు అయినాయని, పాజిటివ్ గా వచ్చిన కేసుల చుట్టు ప్రక్కల 100 ఇళ్లకు కూడా జ్వరం, రాష్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దష్టికి డబ్ల్యూహెచ్ఓ సర్వైలియన్స్ మెడికల్ ఆఫీసర్ డా.భవాని కలెక్టర్ కు వివరించారు.. పిహెచ్ సి, సిహెచ్ సి కేంద్రాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం అమలు చేస్తున్నప్పుడు ఈ కేసులను ఎందుకు ముందుగానే గుర్తించడం లేదు అని కలెక్టర్ డియంహెచ్ఓ ను ప్రశ్నించారు.. జ్వరం, రాష్‌తో ఉన్న ప్రజలను, నార్కోటిక్ డ్రగ్స్ ఉపయోగించే ప్రజలను ఫ్యామిలీ డాక్టర్ గ్రామాలకు వెళ్లినప్పుడు గుర్తించాలని మెడికల్ ఆఫీసర్ లకు చెప్పాలని డియంహెచ్ఓ కు సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం కంటి తుడుపు చర్యలా చేయకూడదన్నారు.. ఇలాంటి రోగాలను గుర్తించి, నిర్మూలనకు తోడ్పడాలని సూచించారు.. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటి ఇంటికి వెళ్లినప్పుడు వెళ్లినప్పుడు అనుమానాస్పద కేసులను డాక్టర్ల దష్టికి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడి స్కూల్స్‌లో, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లలో ఐసిడిఎస్ పిడి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఏ శాఖ ఎటువంటి విధులు నిర్వహించాలని దానిపైన నివేదిక రూపొందించాలని మెడికల్ ఆఫీసర్‌ని ఆదేశించారు.

### వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సమీక్షించిన కలెక్టర్

గత సమావేశంలో నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ స్క్రీనింగ్, కమ్యూనికబుల్ డిసీజ్ స్క్రీనింగ్ ఈ వారం కేవలం 13 319 మాత్రమే చేశారన్నారు. ప్రతి ఏఎన్ఎంకు 5 చొప్పున స్క్రీనింగ్ చేయాలని గతంలోనే చెప్పామన్నారు..ఆ విధంగా జిల్లాలో ఉన్న 600 %చీవీ% లు చేస్తే 30000 అవుతుందని, కొంత మార్జిన్ వదిలితే కనీసం 25 తంగా చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు వచ్చే మంగళవారం నాటికి ప్రతి ఏఎన్ఎం 5 చొప్పున చేయకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. త్వరలో పాఠశాలలు కళాశా లలు ప్రారంభం కానున్నాయని, అనీమియా పర్యవేక్షణకు సంబంధించి ఇకపై తప్పులు జరగకూడదని, మిషన్స్‌లో ఎర్రర్స్ రాకుండా ముందుగానే టెస్ట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పిహెచ్ సి, సిహెచ్ సి, ఏరియా ఆసుపత్రిలో అన్ని మౌలిక వసతులు అధునాతన పరికరాలు ఇచ్చినప్పటికీ కూడా ప్రైవేట్ ఆస్పత్రులలోనూ , ఆరోగ్యశ్రీ కింద ఎందుకు డెలివరీలు చేయించుకుంటున్నారని కలెక్టర్ ప్రశ్నించారు.. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో కూడా కాన్పులు తగ్గుతు న్నాయని ఈ అంశం మీద ప్రత్యేక దష్టి పెట్టాలని కలెక్టర్ వైద్యశాల అధికారులను ఆదేశించారు.. ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగించే విధంగా డాక్టర్లు పని చేయాలని సూచించారు.. ఏఎన్ఎంల పరిధిలో ఎన్ని కేసులు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళుతున్నాయి, ఎన్ని కేసులు ప్రభుత్వాసుపత్రికి వెళుతున్నాయన్న వివరాలను సేకరిం చాలని సూచించారు.. ఏరియా ఆస్పత్రుల్లో, ప్రభుత్వ సర్వజన వైద్య శాలలో వారం లోపు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఎంట్రీ, ఎగ్జిట్ రికార్డ్ అయ్యేలా చూడాలని డిసిహెచ్ఎస్ ను, సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ, మలేరియా కేసులు పెరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇంటింటికి వెళ్లి డెంగ్యూ బ్రీడింగ్ సోర్సెస్ ఏమైనా ఉంటే గుర్తించి, వారికి ఫైన్ వేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షం వస్తే డెంగ్యూ కేసులు పెరుగుతాయని తాను ఆందోళన చెందుతున్నానని, ప్రాణ నష్టం జరిగితే ఎవరిది బాధ్యత అంటూ కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.. ముఖ్యంగా కర్నూలు నగరంలో ఈ అంశంపై ప్రత్యేక దష్టి సారించాలని, కేసులు వ్యాపించకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ హెచ్ఓ డా.రామగిడ్డయ్య ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని, డిసి హెచ్ ఎస్ శ్రీనివాసరావు, ఆదోని డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ ప్రయోజనాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు సిటీ, జులై 04, మనం న్యూస్: బహుళ ప్రయోజనాల నిర్మాణాల భవనాలు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో బహుళ ప్రయోజనాల గోదాముల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న బహుళ ప్రయో జనాల గోదాములకు సంబంధించి మొదటి విడతలో 95, రెండవ విడతలో 10, మూడవ విడతలో 40 మంజూరు చేశారని, అయితే మొదటి విడతకు సంబంధించి 95 మంజూరు కాగా వాటిలో కేవలం 8 మాత్రమే పూర్తి చేశారని మిగితా 87 పెండింగ్ లో ఉన్న వాటిని ఆగస్టు 15వ తేది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై రెండు రోజులకు ఒకసారి నివేదికను జాయింట్ కలెక్టర్ కు అందజేయాలన్నారు. రెండవ విడత కేటాయించిన నిర్మాణాలకు సంబంధించి 10 మంజూరు కాగా వాటి నిర్మాణానికి సంబంధించిన భూములను జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో స్థలాలు గుర్తించడంతో పాటు భవన నిర్మాణానికి సంబంధించి అనుకూలమైన స్థలమో కాదో మార్కెటింగ్ ఇంజనీర్లు పరిశీలించిన తరువాత లీజు అగ్రిమెంట్ చేసి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణాలు పూర్తి అయిన వాటిని సంబంధిత సొసైటీ వారికి అప్పగించాలన్నారు. ఈ గోదాములలో టెస్టింగ్ సెంటర్స్, అసైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం వల్ల రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మూడవ విడత గోదాము లకు సంబంధించిన భూములను గుర్తించామని నిర్మాణానికి అనువైనదో లేదో అను నివేదిక పెండింగ్ ఉందని డిసిఓ జిల్లా కలెక్టర్ కు తెలుపగా మార్కెటింగ్ ఇంజనీర్లు సదరు స్థలాన్ని పరిశీలించి ఒక వారం రోజులలోపు నివేదిక అందజేయాలన్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను తూకం వేసుకునేందుకు గాను వారికి మంజూరు చేసిన 95 ఎలక్ట్రానిక్ కాటాలు మంజూరు చేయడం జరిగిందని డిసిఓ కలెక్టర్ కు తెలుపగా వారికి అందజేసినట్లు వారి నుంచి రశీదు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిసిఓ ను ఆదేశించారు. సమావేశంలో డిసిఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఇంజనీర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి





• జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు సిటీ, జులై 04, మనం న్యూస్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హలులో అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు, చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన పూలమాలవేసి పుష్పాంజలి అర్పించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన మాట్లాడుతూ మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని, అల్లూరు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో అందరూ పైకి ఎదగాలన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ల మాత్రమే జీవిం చారన్నారు. ఆయన మరణించి 99 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ స్మరిం చుకుంటున్నామని, దేశం కోసం, అడవి బిడ్డల బాగోగుల కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ వారు మన్నెంలో ఉన్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుండగా బ్రిటిష్ వారిపై పోరాడి వారికి విముక్తి కల్పించిన వ్యక్తి అల్లూరి అన్నారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమములో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యస్ శ్రీనివాస కుమార్, డిబిసిడబ్ల్యూఓ వెంకటలక్ష్మి, అధికారులు ప్రజా సంఘాల ప్రతినిధులు లంబాడీ పోరాట సంఘము నాయ కులు అర్ కైలాస్ నాయక్, లంబాడీ సంఘ రాష్ట్ర నాయకులు యోగేష్ నాయక్, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప, డివియంసి సభ్యులు వై హెచ్ ఎరుకల రాజు, సాయిప్రసాద్, వివిధ కులసంఘల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

## 8వ డిగ్రీ కళాశాల రగ్బీ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, జులై 04, మనం న్యూస్ : జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన స్థానిక బి.క్యాంప్ క్రీడా మైదానంలో డిగ్రీ కళాశాలల పురుషుల విభాగంలో రగ్బీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ జి సురేందర్ తెలిపారు. విజేతలకు కప్పుతో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే కళాశాల జట్టు 50 రూపాయల దరఖాస్తు రుసుము చెల్లించి పోటీల్లో నేరుగా పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు. 9 గంటలకు పోటీలు ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించిన కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు.




## ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు





చిత్తూరు, జూలై 4, మనం న్యూస్: ఒక రోజు పర్యటన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ముఖ్య మంత్రికి సాదర వీడ్కోలు లభించింది. మంగళ వారం పలు కార్యక్రమాల్లో పాల్గొని గుడిపాల మండలం చీలా పల్లి సిఎంసి ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా మ.3.30 గం.లకు రేణిగుంట బయలు దేరారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యా వరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పయనమయ్యారు. పర్యటన ముగిం చుకుని తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రికి ఉప ముఖ్య మంత్రి కె. నారాయణ స్వామి, జిల్లా ఇంఛార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక క్రీడాశాఖ మంత్రి ఆర్ కె రోజా, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పల రాజు, చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డప్ప, జెడ్.పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎం ఎల్ సి భరత్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ నివాస్, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, ఎస్పి వై.రిశాంత్ రెడ్డి, చిత్తూరు, పలమనేరు, పూతలపట్టు, చంద్రగిరి, మదనపల్లె శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడ్, ఎం.ఎస్.బాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నవాజ్ భాషా, చిత్తూరు మేయర్ అముద, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వనిత, జెసి పి.శ్రీని వాసులు, ట్రైనీ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎఎస్పి శ్రీ లక్ష్మి, కుప్పం మునిసిపల్ చైర్మన్ డా.సుధీర్, ఆర్డిఓ శివయ్య, సిఎంసి అసోసియేట్ డైరెక్టర్ కెనడి డేవిడ్, తదితరులు, ప్రజా ప్రతినిధులు సాదర వీడ్కోలు పలికారు.

## రేపు అప్పలాయగుంటలో పుష్పయాగం

తిరుపతి(టీటీడీ), జూలై 4, మనం న్యూస్: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రేపు పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం జూలై 5న రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. ఈ ఆలయంలో మే 31 నుంచి జూన్ 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విది తమే. ఈ ఉత్సవాల్లో ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగంనిర్వహిస్తారు. గురువారం ఉదయం 10.30 నుండి 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారికి స్నపనతిరుమంజనం చేపడతారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2.40 నుండి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహిస్తారు. ఇందులో పలురకాల పుష్పాల తో స్వామివారికి అభిషేకం చేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.





## వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌లో
# అమెరికన్లకు షాక్..

### తొలి రౌండ్‌లో ఓడిన వీనస్ విలియమ్స్, కోకో గాఫ్

వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో అమెరికా ప్లేయర్లకు తొలి రౌండ్లోనే షాక్ తగిలింది. రికార్డు స్థాయిలో 24వ సారి ఆల్ ఇంగ్లండ్ సెంటర్ కోర్టులో అడుగుపెట్టిన అమెరికా వెటరన్ ప్లేయర్ వీనస్ విలియమ్స్.. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో పరాజయం పాలవ్వగా.. యంగ్ గన్ కోకో గాఫ్ అనామక ప్లేయర్ చేతిలో ఓడింది.

43 ఏండ్ల వయసులో మైదానంలోకి అడుగుపెట్టిన వీనస్కు ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇవ్వగా.. ఎలినా స్వితాలినాతో పోరులో వీనస్ మునుపటి దూకుడు కనబర్చేందుకు ప్రయత్నించింది. బిగ్ సర్వ్‌లు, క్రిస్ప్ స్ట్రోక్స్‌తో పాత వీనస్ను తలపించింది. అయితే కోర్టులో ఎక్కువ గడ్డి ఉండటంతో పదే పదే జారిన వీనస్ విలియమ్స్.. ఓ సారి కిందపడింది. దీంతో ఆమె కుడి కాలికి గాయమైంది. రెండుసార్లు ఫిజియో సహాయం తీసుకున్న వీనస్ చివరకు 4-6, 3-6తో స్వితోలినా చేతిలో పరాజయం పాలైంది. వీనస్ తొలిసారి (1997) వింబుల్డన్ మైదానంలో అడుగు పెట్టినప్పుడు స్వితోలినా కేవలం రెండేండ్ల చిన్నారిగా ఉండటం గమనార్హం.మ్యాచ్ అనంతరం స్వితోలినా మాట్లాడుతూ.. 'వీనస్తో పోటీపడటమే గొప్ప విషయం. నాలాంటి ఎందరో యువ ఆటగాళ్లు టెన్నిస్ను కెరీర్గా ఎంచుకునేందుకు స్ఫూర్తి ఆమెనే' అని పేర్కొంది. గతంలో ప్రపంచ నంబర్వన్గా వెలుగొందిన వీనస్ విలియమ్స్ ప్రస్తుతం టాప్-500 ర్యాంకుల్లోనూ చోటు దక్కించుకోలేకపోయినా.. వైల్ కార్డ్ ఎంట్రీ ద్వారా వింబుల్డన్ బరిలో దిగింది.

### గాఫ్‌కు చుక్కెదురు..

వీనస్ విలియమ్స్, సెరెనా విలియమ్స్ బాటలోనే.. దూసుకొస్తున్న అమెరికా యువ సంచలనం కోకో గాఫ్కు వింబుల్డన్ తొలి రౌండ్లోనే చుక్కెదురైంది. ఏడో సీడ్గా బరిలోకి దిగిన గాఫ్ 4-6, 6-4, 2-6తో ప్రపంచ 128వ ర్యాంకర్ సోఫియా కెనిన్ చేతిలో ఓడింది.

## ఇంగ్లండ్ జట్టుకు షాక్..
## యాషెస్ సిరీస్ నుంచి ఒలీ పోప్ అవుట్..!

ఆస్ట్రేలియాతో సిరీస్‌లో 0-2తో వెనుకబడిన ఇంగ్లండ్ జట్టు ఘోర పరాజయాన్ని చవి చూసింది. వైస్ కెప్టెన్ ఒలీ పోప్ సిరీస్‌కు దూరమయ్యాడు. లారడ్స్ టెస్టులో ఒలీ పోప్ కుడి భుజానికి తీవ్ర గాయమైంది. త్వరలో శస్త్ర చికిత్స చేయనున్నారు. ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా మధ్య సిరీస్లో భాగంగా ఈ నెల 6 నుంచి హెడింగ్లీ వేదికగా మూడో టెస్టు మ్యాచ్ జరగనుంది. పోప్ గాయానికి సంబంధించి ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఓ ప్రకటన విడుదల చేసింది. 'గత వారం లార్డ్స్‌లో జరిగిన రెండో యాషెస్ టెస్టులో ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఒలీ పోప్ కుడి భుజానికి గాయంకావడంతో యాషెస్ సిరీస్లోని మిగిలిన మ్యాచ్లకు దూరమయ్యాడు' అని పేర్కొంది. సోమవారం లండన్‌లో నిర్వహించిన స్కానింగ్‌లో గాయం పూర్తి స్థాయిలో బయటపడింది. అతనికి శస్త్రచికిత్స అవసరం అని తెలిపింది. అతని ప్లేస్‌లో మరో ఆటగాడి పేరును ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ ప్రకటించలేదు. వాస్తవానికి ఒలీ పోప్ ఈ సీజన్‌లో ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. ఎడ్జాస్టన్ టెస్టులో పోప్ తొలి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 14 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 42, 3 పరుగులు చేశాడు. సిరీసును నిలబెట్టుకునేందుకు హెడింగ్లీ టెస్టులో ఇంగ్లండ్ తప్పనిసరిగా గెలువాల్సిన పరిస్థితి ఒక వేళా మ్యాచ్లో ఓడినా, డ్రా చేసుకున్నా ఆస్ట్రేలియా యాషెసును నిలబెట్టుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో యాషెస్ను కైవసం చేసుకునేందుకు ఇంగ్లండ్ అద్భుత ప్రదర్శన చేయాల్సి రానున్నది. మూడు టెస్టుల్లో తమ జట్టు విజయం సాధిస్తుందని కెప్టెన్ బెన్ స్టోక్స్ ధీమా వ్యక్తం చేశాడు.






## ఆయనతో డేటింగ్.. నా కెరీర్ నాశనమైంది

ఇరవై మూడేళ్ల క్రితం 'కహో నా.. ప్యార్ హే' సినిమాతో బాలీవుడ్ చిత్ర సీమలోకి అడుగుపెట్టింది అమీషా పాటేల్. హృతిక్ రోషన్ హీరోగా నటించిన ఈ సినిమా అప్పట్లో నెలకొల్పిన రికార్డులు అంతా ఇంతా కాదు. ఇక అదే ఏడాది పవన్‌తో 'బద్రి' సినిమా చేసింది. ఈ సినిమా ఇక్కడ బంపర్ హిట్టయింది. ఇలా ఒకే ఏడాది రెండు ఇండస్ట్రీలలో ఎంట్రీ ఇచ్చి.. రెండిట్లోనూ బ్లాక్ బస్టర్లు కొట్టిన ఘనత అమీషా పటేల్‌కే దక్కింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెగ బిజీగా గడిపింది. తెలుగులో ఎక్కువగా సినిమాలు చేయకపోయినా బాలీవుడ్‌లో మాత్రం మూడు, నాలుగేళ్ల ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసింది. కెరీర్ పీక్ స్టేజిలో ఉన్నప్పుడే అమీషా పటేల్ బాలీవుడ్ దర్శక నిర్మాత విక్రమ్ భట్‌తో డేటింగ్ చేసింది. ఆ తర్వాత అమీషా ఎక్కువగా సినిమాల్లో కనిపించలేదు. కాగా తాజాగా ఈ విషయంపై అమీషా సంచలన వ్యాఖ్యలు చేసింది. విక్రమ్ భట్ డేటింగ్ గురించి బహిరంగంగా చెప్పడం తన కెరీర్‌ను నాశనం చేసిందని అమీషా చెప్పింది. ఈ పరిశ్రమలో నిజాయితీకి విలువ లేదు. నిజాయితీగా నా రిలేషన్షిప్ గురించి బయటకు చెప్పడంతో 12-13ఏళ్లు సినిమా చాన్సులు దక్కలేదు. నా కెరీర్ దెబ్బ తింది. దీంతో నా లైఫ్లోకి మరొకరికి చోటివవ్వలేదు. ఇప్పుడు శాంతి మాత్రమే నాతో ఉంది. నా జీవితంలో ఇంకేమి అక్కర్లేదు అని అమీషా చెప్పుకొచ్చింది.

మనం సినిమా
manamcinema




## బ్రో కి భారీగా డిమాండ్ చేస్తున్నారా.?

ఇప్పుడు మన టాలీవుడ్ నుంచి రిలీజ్‌కి రాబోతున్న క్రేజీ చిత్రాల్లో సాయి ధరమ్ తేజ్ హీరోగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెస్ట్ రోల్‌లో నటించిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం బ్రో ది అవతార్. మరి దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం టీజర్ తర్వాత మంచి హైప్ ని తెచ్చుకోగా ఫ్యాన్స్ అయితే ఇప్పుడు చాలా ఆసక్తిగా సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఈ క్రేజ్ లో మేకర్స్ సినిమా బిజినెస్ పరంగా భారీగా డిమాండ్ చేస్తున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. పవన్ ఈ సినిమాలో చేస్తుంది గెస్ట్ రోల్ అయినప్పటికీ తెలుగు స్టేట్స్‌లో పవన్ హీరోగా నటించే సినిమా రేంజ్ బిజినెస్ చేస్తున్నట్టుగా టాక్. దీనితో తెలుగు రాష్ట్రాల్లో అయితే బ్రో కి మేకర్స్ 90 కోట్ల మేర బిజినెస్ ని డిమాండ్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మా ణం వహిస్తున్నారు.

## ఇంట్రెస్టింగ్.. స్కందతో బోయపాటి యూనివర్స్.?

ఇపుడు ఇండియన్ సినిమా దగ్గర ప్రతి సినిమా ఇండస్ట్రీ నుంచి దర్శకులు తమ సినిమాటిక్ యూనివర్స్ ని అయితే యాడ్ చేస్తున్నారు. అలా తమిళ్, కన్నడ సహా హిందీ నుంచి కూడా ఈ సినిమాటిక్ యూనివర్స్ లు ఇప్పుడు ఊపందుకోగా మన తెలుగు సినిమా నుంచి కూడా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ ని పరిచయం చేసాడు. అయితే లేటెస్ట్ గా ఓ టాక్ చిన్నగా వినిపిస్తుంది. మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను కూడా తన సినిమాటిక్ యూనివర్స్ ని స్టార్ట్ చేశాడా అంటూ టాక్ వచ్చింది. యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేనితో చేస్తున్న సాలిడ్ మాస్ యాక్షన్ డ్రామా స్కంద నుంచి నిన్ననే ఈ సినిమా టైటిల్ ని మేకర్స్ పరిచయం చేశారు. అయితే ఈ టైటిల్ లోగో కానీ దాని డిజైన్, ప్రెజెంటేషన్




తో బోయపాటి సెన్సేషనల్ హిట్ అఖండ చాలా మందికి గుర్తొచ్చింది.

పైగా రామ్ లుక్స్ కూడా ఆ తరహాలోనే డిఫరెంట్ గా అనిపిస్తుండడం పైగా అఖండ లో డివోషనల్ టచ్ ఉండగా ఇపుడు స్కంద టైటిల్ లో సరిగ్గా చూస్తే కుమార స్వామి ఆయుధం కనిపిస్తుంది. దీనితో స్కంద కూడా డివోషనల్ టచ్ తో వస్తుంది అనిపిస్తుంది. ఇలా అఖండ కి స్కంద కి ఏమన్నా కనెక్షన్ ఉందా బోయపాటి తన స్టైల్ సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రెజెంట్ చేస్తున్నారా అనేది మాత్రం మొదలైంది. మరి దీనికి సమాధానం అయితే కాలమే అందించాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.